TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

మంగళవారం ఫిబ్రవరి 10, 2026 | సంపుటి :01 | సంచిక :25 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,




## మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!



టెక్నాలజీ మన పనిని సులభం చేస్తుంది; దానికి బానిసలుగా మారకూడదు

ప్రేరణ, క్రమశిక్షణ రెండూ అవసరం -- ఒకటి లేకపోతే ఫలితం ఉండదు

టెక్నాలజీ మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని మోదీ తెలిపారు. అంతేగానీ, సాంకేతికతనే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ' రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలు తీర్చారు.

2లో

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?



2లో

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం



2లో

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు



మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాష్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు.

2లో

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు



- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ కీలక సూచనలు

క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు.

2లో

## శ్రీశైలంలో శివదీక్ష భక్తుల నిరసన



శ్రీశైలం: శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయం వద్ద శివదీక్ష భక్తులు నిరసనకు దిగారు. స్పర్శ దర్శనానికి ఆలస్యమవుతోందని ఆరోపించారు. ఆలయ పరిధిలోని కృష్ణదేవరాయ క్యూలైన్లు విరగ్గొట్టి చొచ్చుకెళ్లారు. కృష్ణదేవరాయ గోపురం నుంచి వందలాదిగా దూసుకొచ్చారు. పుష్కరిణి వైపు గేట్లు ఎక్కి ఆలయంలోకి వస్తున్నారు. శివదీక్ష భక్తులను కట్టడి చేయలేక ఆలయ భద్రతా సిబ్బంది, పోలీసులు చేతులెత్తేశారు. పుష్కరిణి వైపు పోలీసు బందోబస్తు, తగిన ఏర్పాట్లను అధికారులు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం

ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి




2లో

మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు.

# ఎపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న కీలక నిర్ణయం

- విద్యార్థులు సభాసమావేశాలు వీక్షించేలా ఏర్పటు
- ఫోన్ లేదా ఇ మెయిల్ ద్వారా విద్యాసంస్థలు సంప్రదించాలి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.. అసెంబ్లీ సమావేశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అసెంబ్లీ సభలో వీక్షించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ జరిగే ప్రతి రోజు విద్యార్థులు సభ సమావేశాలను ప్రత్యక్షంగా చూడగలుగుతారు. చట్టసభల పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నారు.. ఇందుకు సంబంధించి స్కూల్స్, కాలేజీలు తమ విద్యార్థులను తరలించేందుకు ముందుగా అసెంబ్లీ కార్యాలయానికి ఈ-మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.. అసెంబ్లీ సమావేశాలను టీవీల్లో చూడడం కాదు.. అసెంబ్లీకి వెళ్లి.. ప్రత్యక్షంగా మన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష నేతలు ఎక్కడ కూర్చుంటారు.. స్పీకర్ ఎటువైపు ఉంటారు? అసెంబ్లీలో సెక్యూరిటీ ఏంటి? అక్కడ ఉండే ఇతర సదుపాయాలు ఏంటని ప్రత్యక్షంగా చూడడం.. తెలుసుకోవడం ఎవరికైనా ఇష్టమే.. అలాంటి అవకాశం విద్యార్థులకే వస్తే.. ఎగిరి గంతేస్తారు.. అందుకే ఈ అవకాశం కల్పించాలని స్పీకర్ నిర్ణయించారు. అయితే, బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఒక్కో బ్యాచ్‌లో 30 మంది విద్యార్థులు.. 45 నిమిషాల పాటు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.. వివరాల కోసం ఆసక్తి ఉన్న స్కూల్/కాలేజీలు 0863-2449184, 0863-2449185 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు..

## మడకశిరలో చిరుత సంచారం.. గ్రామస్థుల ఆందోళన



మడకశిర: రాజమహేంద్రవరంలో పెద్దపులి ఘటన మరవకముందే.. శ్రీసత్యసాయి జిల్లాలో చిరుత కలకలం సృష్టిస్తోంది. మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పరిసరాల్లో చిరుత సంచారంతో గ్రామస్థులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. ఓ పొలం వద్ద చిరుత వేటాడిన జింక కళేబరం కనిపించింది. వెంటనే ఓ రైతు.. అటవీ శాఖ అధికారులకు ఈమేరకు సమాచారం అందించారు. దీంతో వారు ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చిరుత ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం జింక కళేబరాన్ని దహనం చేశారు. ఎల్లోటి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలోని అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం మేక, కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. ఇప్పుడు జింక కళేబరం లభ్యం కావడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

- ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
- ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు



2లో

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు



2లో

రాజమహేంద్రవరం: మురికి వ్యాఖ్యల కేసులో అరెస్టై రాజమహేంద్రవరం జైల్లో ఉన్న వైకాపా నేత అంబటి రాంబాబును గుంటూరు తరలించారు. పీటీ వారెంట్‌పై గుంటూరు కోర్టుకు పోలీసులు ఆయన్ను తీసుకెళ్లారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా ఆందోళన సందర్భంగా

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/26/A0320
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

# సంపాదకీయం

## పార్లమెంటులో కేంద్రం కుటిల వేషాలు

దేశాన్ని కుదిపేసే తీవ్ర పరిణామాలు జరుగుతున్నా అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటు మాత్రం వాటిని చర్చించే అవకాశం లేకుండా పోవడమే మోడీస్వామ్యం. ఈ వారం ఉభయ సభల్లో ప్రకంపనాలే ఇందుకు నిదర్శనం. ప్రజాస్వామికంగా ప్రతిపక్షాలకు వుండే చోటు లేకుండా చేయడం, నయానో భయానో ప్రాంతీయ పార్టీలన్నిటినీ పోగేసుకుని సర్కారు నడిపించడం బిజెపి, ఆర్ఎస్ఎస్ ల ఏకైక సూత్రంగా మారింది. తమ తమ నీతిబాహ్య నిర్వాకాల కారణంగా మోడీ త్రిశూల వ్యూహం ఉచ్చులో చిక్కిన చాలా మంది ప్రాంతీయ పార్టీల నేతలు వారెంత కొమ్ములు తిరిగినవారైనా నోరెత్తి అడగలేని, అనలేని పరిస్థితి. ప్రధాన మంత్రి, ఆయన సన్నిహిత వలయంలోని అరడజను మంది పార్లమెంటులో పద విన్యాసాలు చేస్తుంటారు. సూక్తులు వల్లిస్తుంటారు. సభలో ఏదైనా తేడా వస్తే నిబంధనల చక్రం అడ్డు వేయడానికి తమ వారినే పీఠాలపై కూర్చోబెడుతుంటారు గనక సమస్యేమీ వుండదు. మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా మాటున దాక్కున్నారని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యకు అర్థమదే. ప్రజల సభ, పెద్దల సభ అన్న తేడా లేకుండా ఈ సారి రెండు చోట్లా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం నిరాకరించడం ఇందుకు పరాకాష్ట. క్యాబినెట్ హోదాతో రాజ్యాంగబద్ధ పదవిలోని వారికే అవకాశం ఇవ్వకపోతే ఇక ఇతర ప్రతిపక్షాలకు ఏముంటుంది? సమాన గౌరవంతో నడవాల్సిన ప్రతిపక్షాన్ని బొత్తిగా బేఖాతర్ చేశాక ఇక ఆ చర్చలకూ సభలలో ప్రజాస్వామ్యం ఏం మిగులుతుంది?

**లోగుట్టు ఏంటి?**

వాస్తవానికి సభల్లోనే కాదు, మొత్తంగా దేశ వ్యవహారాల నిర్వహణపైనే ఈ సందేహం చాలామందికి కలిగింది, నిరసనా వ్యక్తమైంది. ఇంకా చెప్పాలంటే దేశ వ్యవహారాలే గాక అంతర్జాతీయ సంబంధాల్లోనూ ఇష్టారాజ్యమైంది. హఠాత్తుగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత దేశంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్.టి.ఎ) కుదిరిందని తన స్వంత వేదిక 'ట్రూత్' నుంచి ప్రకటించారు. వెంటనే ప్రధానమంత్రి 140 కోట్ల భారతీయుల తరపున తన ప్రియమైన గొప్ప స్నేహితుడు ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపి పరవశించిపోయారు. చర్చలు ఎక్కడ జరిగాయో, ఎవరు చేశారో, ట్రంప్‌కు ఇద్దరి తరపున ఏకపక్షంగా ప్రకటన చేసే అధికారం ఎవరిచ్చారో తెలియదు! ఈ చర్చల తర్వాత ఇండియా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తుందని కూడా అమెరికా అధ్యక్షుడే ప్రకటిస్తారు. వెనిజులాలో తాము దుర్మార్గంగా చేజిక్కించుకున్న చమురునే ఇండియా తీసుకుంటుందని కూడా చెప్పేస్తారు. 2025 ఏప్రిల్ నుంచి ఇరు దేశాలు మాట్లాడుతున్నా కుదరని డీల్ ఇలా ఆఘమేఘాల మీద ఎలా కుదిరింది? మోడీ తనను సంతోషపెట్టడానికి చాలా చేశారు గానీ ఇంకా చేయాలని ట్రంప్ మాట్లాడ్డం, ఆయన తమ అధ్యక్షుడికి ఒక్క ఫోన్ చేస్తే అంతా అయిపోతుందని అమెరికా అధికారులు షరతు పెట్టడం భారతదేశ ఆత్మగౌరవానికే భంగకరంగా పరిణమించింది. ఇప్పుడేమో గేదెను చెరువులో పెట్టి బేరం చేసినట్టు ఏమీ బయిటపెట్టకుండా ట్రంప్ ఒక పోస్టు పెట్టగానే మోడీ ధన్యోస్మి అనడం ఆ షరతుకు లోబడటమే కాదా? ఈ విధంగా లోబడిపోవడమే పెద్ద దౌత్యనీతిగా చిత్రిస్తూ మోడీ ట్రంప్‌ను దారికి తెచ్చేసినట్టు బడా మీడియా బాజా బజంత్రీలు అందుకోవడం మరీ వింత కదా?

**పార్లమెంటుకు తెలియకుండానే..**

దేశ అత్యున్నత శాసన వ్యవస్థ పార్లమెంటు సమావేశాలు జరుగుతుండగా దానికి తెలియకుండా అమెరికా అధ్యక్షుడి ప్రకటన ద్వారా వాణిజ్య ఒప్పందం గురించి అదీ అసంపూర్ణంగా తెలుసుకోవడం కంటే దాన్ని కించపర్చడం ఏముంటుంది? ఆ తర్వాత కూడా మోడీ ముందు ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడారు. సభలో వాణిజ్య శాఖామంత్రి పీయూష్ గోయల్ అరకొర ప్రకటన చేసి మమ అనిపించారు. బయిట మాత్రం ఆయనా రెచ్చిపోయి పొగిడేస్తున్నారు. దీనికన్నా ముందు ఇ.యు తో కుదర్చుకున్న ఒప్పందమే నష్టదాయకంగా వుంటే గొప్ప వరప్రసాదమన్నట్టు చిత్రించారు. అమెరికాతో ఒప్పందం సంగతి అంతకంటే ఘోరం. వ్యాపారస్తుడు ఏదైనా అమ్మాలనుకుంటే ముందు రేటు అమాంతం పెంచి తర్వాత పదో పరకో తగ్గించి పెద్ద రిబేట్ డిస్కౌంట్ ఆఫర్ అంటాడు. ట్రంప్ ఇష్టానుసారం టారిఫ్‌లు పెంచేసి దాంట్లో కొంత తగ్గించాననగానే మురిసిపోవడం అవివేకమే. 2025 ఏప్రిల్‌లో జరిగిన సిపిఎం అఖిల భారత మహాసభ ఈ ఒప్పందం నష్టదాయకమని హెచ్చరిస్తూ తీర్మానమే ఆమోదించింది. వ్యవసాయానికి దానివల్ల కలిగే నష్టాలనూ వెల్లడించింది. ఇప్పటికే మన రైతాంగం అవస్థలు చూస్తున్నాం. ఈ స్థితిలో అమెరికా ఉత్పత్తులు సుంకాలు లేకుండా మన దేశంలోకి దిగిపోతే ఎలా వుంటుందో ఊహించుకోవలసిందే. వ్యవసాయానికి రక్షణ కల్పించామని చెబుతున్నారు గాని దాన్ని ఎవరూ పెద్ద విశ్వసించడం లేదు. మార్చిలోనో ఏప్రిల్‌లోనో ఒప్పందం పూర్తయ్యేలోగా మరెన్ని షాకులు ఇస్తారో ఎవరు చెప్పగలరు? అమెరికాకు 70 శాతం ఎగుమతులు చేసే కెనడా, మెక్సికో వంటి దేశాలే ఒక పట్టాన ఒప్పుకోవడం లేదు గానీ మోడీ సర్కారు మాత్రం మహా హడావుడిగా లోబడిపోయింది. వెంటనే అమెరికా నుంచి 500 బిలియన్ డాలర్ల అమెరికా దిగుమతులను అనుమతించాలి. వారి సరుకులపై టారిఫ్ సున్నా శాతానికి తగ్గించాలి. మన ఎగుమతులపైన మాత్రం 18 శాతం భరించాలి. అందుకే దీన్ని అసమతుల్య ఒప్పందం అంటున్నారు. టెక్స్‌టైల్స్ వంటి వాటి ఎగుమతులకు అవకాశం వస్తుందని ఊరిస్తున్నారు గానీ ఆ మేరకు మన ఫార్మా వంటి వాటికి కలిగే తీవ్ర నష్టం మాటేంటి? పార్లమెంటు ముందు ఈ వివరాలన్నీ మాట్లాడకుండా దాటేసి దాగుడు మూతలాడటం దారుణం. సౌర విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ కంపెనీ ముడుపుల గురించి అమెరికా కోర్టు నోటీసునివ్వడం, ఎప్‌స్టీన్ టేపుల్లో మోడీ, అనిల్ అంబానీ వంటి వారి పేర్లు ప్రస్తావనకు రావడం ఈ హడావుడి ఒప్పందానికి ఒక కారణమని అంతర్జాతీయ మీడియాతో సహా చెబుతున్నదానిపై నిగూఢ నిశ్శబ్దం.

**నరవణే పుస్తకం సాకుతో...**

పార్లమెంటులో ఇవన్నీ చర్చకు రాకుండా చేయడానికే మోడీ బృందం అడుగడుగునా ఆటంకాలు కల్పించింది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చైనాతో డోక్లామ్,

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

మొదటిపేజీ తరువాయి

ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్–టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఓటుకు నోటు సాక్ష్యాలు దగ్ధం

మొదటిపేజీ తరువాయి

నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదన్న ÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు

మొదటిపేజీ తరువాయి

పోలీసులతో అంబటి రాంబాబు దురుసుగా ప్రవర్తించారని గతంలో కేసు నమోదైంది. గతేడాది నవంబర్ 12న జరిగిన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసులో విచారణ కోసం అంబటిని రాజమహేంద్రవరం నుంచి గుంటూరు తరలించారు. సీఎంను దూషించిన కేసులో అంబటి రాంబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్, పోలీసుల కస్టడీ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరగనుంది.

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

మొదటిపేజీ తరువాయి



ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళుతున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు

చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా–ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు–రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## మంచి నాయకుడిగా ఎలా మారాలి?

# మోదీ సమాధానమిదే..!

మొదటిపేజీ తరువాయి

**విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ బదులిచ్చారిలా..**

**క్రమశిక్షణ, ప్రేరణ ఏది ముఖ్యం?**

మోదీ: ఆ రెండింటినీ పోల్చకూడదు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తాయి.

**ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా?**

ప్రధాని: సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుంది. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యం.

**విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి?**

మోదీ: ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలి. మీ జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోండి. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోండి. మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే.. అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**మంచి నాయకుడిగా ఎలా మారాలి?**

ప్రధాని: మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలి. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వం. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం ఏంటంటే.. మీ ఆలోచనలను కనీసం 10 మందికైనా స్పష్టంగా తెలియజేయగలగడం.

మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని తెలిపారు.

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది.అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ఇప్పటికే విపక్షాలు నోటీసులిచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పందించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తమ చర్య కోసం వేచిచూడాలని పేర్కొంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రసంగించేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీని స్పీకర్ అనుమతించలేదని ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇక, కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన భాజపా ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!

ఈ తీర్మానం తీసుకురావాలంటే కనీసం 100 మంది ఎంపీల సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొన్నట్లు తెలిపాయి.

మరోవైపు, పార్లమెంట్‌లో సోమవారం కూడా సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. విపక్షాల నిరసనలతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. అటు రాజ్యసభలో ఖర్గే ప్రసంగానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం

మొదటిపేజీ తరువాయి

దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. ఈ సమస్యపై సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాల పై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణ ను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది.

డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

# క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

మొదటిపేజీ తరువాయి




తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్క్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026–27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఇవ్వాల్సిందే

- టి యు డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్
- సంఘీభావంగా ఒకరోజు ప్రసారాలు నిలపాలని వినతి..
- కొన్ని గంటల పాటు కేబుల్ ప్రసారాలు ఆపుతామన్న ఎం ఎస్ ఓ లు





**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు వచ్చేవరకు ఈ ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అండగా ఉంటుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫిరెన్స్ లో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల సంఖ్యను భారీగా తగ్గించడానికి 252 జీవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చి తీరని అన్యాయం చేసిందని, గతంలో 239 జీవో ద్వారా 23 వేల అక్రిడిటేషన్లు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు ఇస్తే ఆ సంఖ్యను పదివేల దాకా తగ్గించే దిశగా ఈ నూతన జీఓ వచ్చిందని ఆరోపించారు. అనేక పోరాటాలు చేసిన అనంతరం సవరణ జీవో 103 తీసుకువచ్చినప్పటికీ జర్నలిస్టులందరికీ న్యాయం జరగలేదని, కేవలం విభజించి పాలించాలన్న డెస్క్, బ్యూరో జర్నలిస్టులకు ఒకే రకమైన కార్డు మాత్రం ఇస్తామని ప్రకటించినప్పటికీ కేబుల్ జర్నలిస్టులకు సవరణ జీవోలో కూడా ఏమాత్రం న్యాయం జరగకపోవడం అన్యాయం అన్నారు. గతంలో ఐ అండ్ పి ఆర్ ద్వారా దాదాపు 44 కేబుల్ చానల్స్ కు రాష్ట్ర స్టయిల్ 12 కార్డులు చొప్పున జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం ఆ సంఖ్యను సున్నాకు పరిమితం చేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. కేబుల్ రిపోర్టర్లకు న్యాయం జరిగే విషయంలో అవసరమైతే కోర్టుమెట్లు ఎక్కుతామని ప్రకటించారు. కేబుల్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ సంఘీభావంగా మల్టీ సిగ్నల్ ఆపరేటర్లు ఒకరోజు కేబుల్ ప్రసారాలను కొన్ని గంటలపాటు నిలుపుదల చేసి తమ నిరసన తెలపాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో ముందుకు సాగుతోందని జర్నలిస్టులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా భవిష్యత్తులో మళ్లీ అధికారంలోకి వచ్చిన సందర్భం లేదని చెప్పారు. కేబుల్ చానల్స్ ను, శాటిలైట్ ఛానల్స్ ను వేరుగా చూడరాదని, అన్ని చానల్స్ లో పనిచేసేది జర్నలిస్టులే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తు ఎరగాలన్నారు. ఎం ఎస్ ఓ ల సంఘం నాయకులు కొల్ల కిషోర్ మాట్లాడుతూ మల్టీ సిగ్నల్ ఆపరేటర్ల దృష్టిలో శాటిలైట్ ఛానల్ అయినా కేబుల్ ఛానల్ అయిన ఒకటే అని, అన్ని చానళ్లు కూడా వార్త ప్రసాదాలు అందిస్తాయన్నారు. కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ కు అన్యాయం జరిగితే ఒకరోజు కేబుల్ ప్రసారాలను నిలుపుదల చేసి తమ సత్తా ఏంటో చాటుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కేబుల్ చానల్స్ నిర్వాహకులు,నాయకులు కడకంచి వెంకట్ ,చారి, శివ, భరత్ మాట్లాడుతూ తమకు న్యాయం జరిగే విషయంలో ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి సంఘీభావం తెలపాలని కోరారు.

# ప్రజా ఆరోగ్యం పరిరక్షించే దిశగా ప్రభుత్వం అడుగులు: ఎమ్మెల్యే నల్లమిల్లి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



ప్రజలందరికీ క్యాన్సర్ పరీక్షలు చేస్తూ ప్రజా ఆరోగ్యాన్ని పరిరక్షించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని అదేవిధంగా ప్రభుత్వ వైద్యులు కూడా చక్కటి సేవలు అందిస్తున్నారని ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం మంజూరు చేసిన సుమారు 11 లక్షల నిధులతో (రెండు టాబ్స్, లాప్రోస్కోపిక్ సర్జరీ కిట్, ఐపీ వార్డులలో నాలుగు ఏసీలు) ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రారంభించారు. లాప్రోస్కోపిక్ విధానం లో గైనకాలజిస్టుకు శిక్షణ ఇప్పించి త్వరలో కార్పొరేట్ కి ధీటుగా వైద్య సేవలు అందించనున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. విద్య వైద్యానికి ప్రధాన భాగ్య స్వామి కల్పిస్తూ కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, మేడపాటి సత్యన్నారాయణ రెడ్డి (అన్నవరం), వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మహానుభావుల త్యాగ ఫలితమే జిబిఆర్

» అమ్మిరెడ్డి విగ్రహానికి నివాళులు



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**

ఇద్దరు మహానుభావులు పడాల అమ్మిరెడ్డి, గొలుగూరి బాపిరాజు త్యాగ ఫలితమే నేటి జిబిఆర్ విద్యాసంస్థల ఏర్పాటుకు కారణమని,కీర్తిశేషులు పడాల అమ్మిరెడ్డి కళాశాల ఏర్పాటుకు ఎంతో త్యాగం చేశారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కొనియాడారు. సోమవారం జిబిఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు, మాజీ ఎమ్మెల్యే పడాల అమ్మిరెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ స్త్రీ విద్యను ప్రోత్సహించేందుకు కీర్తిశేషులు గొలుగూరి బాపిరాజు కళాశాల ఏర్పాటుకు తలపెట్టడం అటువంటి పరిస్థితుల్లో అనుమతి రావడం కష్టమైన పరిస్థితుల్లో పడాల అమ్మిరెడ్డి తమ వ్యక్తిత్వాన్ని సైతం పక్కనపెట్టి జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారి కళాశాల స్థాపనకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కళాశాల కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, రాష్ట్ర సర్పంచుల సమైక్య మాజీ అధ్యక్షులు పడాల వెంకట రామారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శ్రీను), తేతలి నారాయణరెడ్డి, మామిడిశెట్టి శ్రీను, షేక్ దరియా, మాజీ వైస్ ఎంపీపీ మల్లిడి శ్రీనివాసరెడ్డి, వెంకన్న బాబు తదితరులు ఉన్నారు.

# ట్రాలీలు,టబ్బులు పంపిణీ



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**

ప్రతి ఇంట్లో తడి-పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా పారిశుధ్య నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. సోమవారం బిక్కవోలు ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరికరేవుల,మెళ్ళూరు,ఇల్లపల్లి గ్రామ పంచాయతీలకు తడి పొడి చెత్త టబ్బులు,ట్రాలీలు పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన బోర్డు ఏర్పాటు చేయండి

- పాతాళ గంగలో దర్గా తొలగింపు తెలుగు ప్రజల విజయం
- హిందువులు అన్యమతస్థుల కుట్రలను తిప్పికొట్టండి
- గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించండి
- సి ఎస్ డి ఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, తెలంగాణ, ఫిబ్రవరి:9,**

భారత ప్రభుత్వం జాతీయ స్థాయిలో సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ స్వామీజీ, ఉపాధ్యక్షుడు విశ్వాత్మానంద, రఘోత్తమ సాధు మహారాజ్ ఆచార్య, సనాతన ధర్మ సేవా సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి శివస్వాములు, హిందూ సంఘాల నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు డిమాండ్ చేశారు. సోమవారం హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని, ఆలయాల పరిసర ప్రాంతాలలో అన్యామత కార్యక్రమాలు, వ్యాపారాలు, బోర్డుల ఏర్పాటును వెంటనే తొలగించాలని, డిమాండ్ చేశారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని వారు కేంద్ర ప్రభుత్వానికి కోరుతూ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని సూచించారు. ముఖ్యంగా దేవాలయాల భూములు కబ్జాలకు గురికాకుండా పాలకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పవిత్ర మైన శైవ క్షేత్రం శ్రీశైలం పాతాళ గంగలో అక్రమంగా నిర్మించిన దర్గా తొలగింపు పై హిందూ సంఘాలు ఛలో శ్రీశైలం పేరిట ఇచ్చిన పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించడం అభినంద నీయమని శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని పాతాళ గంగలో అక్రమంగా వెలిసిన దర్గాను ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో 14న చలో శ్రీశైలం కార్యక్రమం వాయిదా వేసినట్లు తెలిపారు. గతంలో దేవాలయాల పరిసరాల ప్రాంతాలలో అక్రమించిన భూములను కూడా వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ పాలక మండలిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న అన్యమతస్తులను ఉద్యోగాల నుంచి తొలగించాలని, పలు దేవాలయాల వద్ద ముస్లిమ్స్ ప్రతిష్టించిన దర్గాలను కూడా కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందని, ఈ దాడులు మతం పిచ్చి నెత్తికెక్కిన వారు చేస్తూ... మానసిక పిచ్చివారు చేశారని పేర్కొనడం తగదన్నారు.

తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కుట్రదరులను కఠినంగా శిక్షించండి

తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసాదంగా పంపిణీ జరుగుతున్న లడ్డూలో ఆవు నెయ్యి లేదు, కేవలం కెమికల్స్ మాత్రమే ఉన్నాయని అని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)దర్యాప్తు నివేదికలో తేలడం అత్యంత విచారకరమని అన్నారు. దీనిపై నిజానిజాలు ప్రజలకు తెలియ జేయాల్సిందిగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చెప్పాలని స్వామీజీలు డిమాండ్ చేశారు. అదే విధంగా దీనికి బాధ్యులైన టీటీడీ బోర్డు మాజీ సభ్యులు, అధికారులను చట్టపరంగా శిక్షించాలని,ఇవన్నీ చూస్తుంటే హిందూ సమాజం పట్ల కుట్ర పూరితంగా కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. దీనిపై యావత్ హిందూ సమాజం మేల్కొని హిందూ ఆలయాల నిర్వహణను హిందూ భక్తుల చేతిలో సనాతన బోర్డును ధార్మిక, సాధు సంతులు, దేవాలయాల కమిటీలు నిర్వహణలు చేపట్టే విధంగా చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరచారి,కిరణ్, మహేష్, రవికిరణ్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ టియూ వ్యవస్థాపకులు సామాల యాదగిరి విగ్రహ ఆవిష్కరణ



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 09:**

ప్రోగ్రెసివ్ రికగ్నిషన్ టీచర్స్ యూనియన్ 55 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నారాయణగూడ లోని పిఆర్ టియు భవన్ లో పిఆర్ టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే సామల యాదగిరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పిఆర్ టియు సంఘం ఏర్పడిన నుండి ఉపాధ్యాయుల సమస్యల్ని తనదైన శైలిలో పరిష్కరిస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సంఘం పిఆర్ టియు సంఘం అని అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

» అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత సర్పంచ్‌లకు
» అక్రమాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం
» సర్పంచ్ ఛైర్మన్‌గా 11 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు
» పౌష్టికాహార నాణ్యత, పంపిణీని తనిఖీ చేయనున్న ఈ కమిటీ
» పిల్లలు, గర్భిణులకు పోషకాలు అందేలా చూడటమే లక్ష్యం

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

# కలెక్టర్, అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, వికారాబాద్, ఫిబ్రవరి:9,**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండ మైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ జి.రవి ల సమక్షంలో సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండ మైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న వికారాబాద్, తాండూర్, కొడంగల్, పరిగి మున్సిపాలిటీ లకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సుధీర్, డిఈఓ రేణుకా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నిజాంపేట్, ఫిబ్రవరి 09 (భారతీయ వెలుగు):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ నీలగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రగతి నగర్ నాయకులు నీల గోపాల్ రెడ్డి ని శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ నాయకులు బోట్ల తిరుపతి, శరత్ రెడ్డి, వడ్లకొండ సందీప్, విజయభాస్కర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో క్షీణించిన ప్రజల కొనుగోలు శక్తి : మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):** వైయస్సార్ సిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా కుల, మతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేవని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజల కొనుగోలు శక్తి పూర్తిగా క్షీణించిందని అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి విమర్శించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో బెల్ట్ షాపులకు అడ్డుకట్టలేదని మద్యం బాటిల్ పై అదనంగా రూ.20 నుండి 50 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని దీంతో ప్రజల వద్ద డబ్బులు లేక వ్యాపారాలు క్షీణించాయని మాజీ ఎమ్మెల్యే సత్తి అన్నారు. సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ వంటి పండగలను జరుపుకోలేని పరిస్థితుల్లో పేదలు,మధ్యతరగతి ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు విచ్చల విడిగా వెలిశాయని అన్నారు.గతంలో క్యాన్సర్ కేసులపై మాట్లాడిన రామకృష్ణారెడ్డి తన పాలనలో మద్యం కారణంగా ఎంతమందికి లివర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారో డోర్ టు డోర్ సర్వే చేయించాలని మాజీ ఎమ్మెల్యే సవాల్ చేశారు.

# మియాపూర్‌లోని శ్రీ హేమదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో బండి రమేష్ దంపతుల ప్రత్యేక పూజలు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** అష్టమి సందర్భంగా మియాపూర్‌లోని శ్రీ హేమదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ అతని భార్య లకుమాదేవి పుణ్యదంపతుల ఆధ్వర్యంలో మహారుద్ర చండీయాగం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లకుమా దేవి పుణ్యదంపతులు తమ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మహారుద్ర చండీయాగం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హేమదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి చేరాలని ఆకాంక్షిస్తూ అభివృద్ధి పథంలో తెలంగాణ ప్రపంచంలో ముందడుగు వేయాలని పుణ్యదంపతులు భగవంతుని ప్రార్థించారు. సమాజ శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ ముందుండే ఈ పుణ్యదంపతులు ప్రజలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో భక్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. భక్తి, ఆధ్యాత్మికత నిండిన వాతావరణంలో కార్యక్రమం ఘనంగా జరిగింది.

# శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం



**భారతీయ వెలుగు,కాచిగూడ, ఫిబ్రవరి 09:** మహా శివరాత్రి సందర్భంగా కాచిగూడ డివిజన్, నెహ్రూనగర్ లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు డి.శ్యాంసుందర్, ఎం. కృష్ణంరాజు, వేణుగోపాల్, సత్యనారాయణ తదితరులు తెలిపారు. సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గత పదిహేను రోజుల నుంచి ఆలయానికి రంగులను వేయించడం జరుగుతోందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని వారు కోరారు. ఆలయంలో జరుగుతున్న పనులను ఈ సందర్భంగా వారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాలేరు రామకృష్ణ, కె.శ్రీనివాస్, భరద్రాజ్, రమేష్, శ్యామ్ సుందర్, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి, ఆర్.శ్రీధర్, బి.గణేష్, బి.రమేష్ కుమార్, సంతోష్, వికాస్, ఉప, రోజారాణి, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.


# బండారి గాయత్రి దేవి ని గెలిపించండి.. అభివృద్ధి చూడండి



**భారతీయ వెలుగు,కరీంనగర్, ఫిబ్రవరి 09:** మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ లోని 9వ డివిజన్ నుంచి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండారి గాయత్రి దేవి ని గెలిపించండి, ఆ తర్వాత డివిజన్ అభివృద్ధి చూడండి అని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే. గీత మూర్తి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం 9వ డివిజన్ లో గాయత్రి దేవి కి మద్దతుగా గీత మూర్తి బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. గాయత్రి దేవి ని కార్పొరేటర్ గా గెలిపిస్తే అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. అనంతరం గాయత్రి దేవి డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు.

# తెలంగాణ ప్రభుత్వ టీడీఆర్ పాలసీ దుర్మార్గం

» గృహ కొనుగోలుదారులపై మోయలేని భారం
» పారదర్శకమైన టీడీఆర్ పాలసీను అమలు చేయాలి
» ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 09:** తమ రాజకీయ లబ్ది కోసం తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వ బదిలీ చేయగల అభివృద్ధి హక్కుల (టీడీఆర్) పాలసీ దుర్మార్గం అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదరాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో బిల్డర్లు, డెవలపర్లు, సామాన్య గృహ కొనుగోలుదారులకు అనవసరమైన ఇబ్బందులను సృష్టించిన టీడీఆర్ పాలసీ మొత్తం మానిప్యులేషన్‌తో కూడుకున్నదని దీనిని తీవ్రంగా వ్యతరేకిస్తున్నామని ఎం. జావేద్ లతీఫ్ తెలిపారు. ఈ విధానం ప్రజా సంక్షేమం కంటే స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని, దీనిని వెంటనే సవరించాలని కోరారు. ఈ విధానం ప్రకారం 10 అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న నివాస భవనాల బిల్డర్లు 10వ అంతస్తు పైన ఉన్న బిల్ట్-అప్ ఏరియాలో 10%కి సమానమైన టిడిఆర్ ను కొనుగోలు చేయాలన్న నిబంధన, బిల్డర్ల, డెవలపర్ల భారాన్ని పెంచుతుందని, మరియు మధ్యతరగతి గృహ కొనుగోలుదారులపై ధరల పెరుగుదల మోయలేని భారంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం భూమిని అప్పగించే భూ యజమానులకు కొత్త టిడిఆర్ సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వల్ల, టిడిఆర్ ట్రేడింగ్ ధరలు ముఖ విలువలో 22--25% నుండి 55--60% వరకు పెరిగాయని, ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని కుంగదీసిందని చెప్పారు. రోడ్లు మరియు నీటి వనరుల వంటి మౌలిక సదుపాయాల కోసం అప్పగించిన భూమికి న్యాయమైన పరిహారంగా ఉద్దేశించిన టిడిఆర్ సర్టిఫికెట్లు సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఆయుధంగా మారుతున్నాయని, సరస్సులు మరియు నాలాల సమీపంలోని ప్రాంతాలకు పరిహారాన్ని 200--400%కి పెంచడం సానుకూలమన్నారు. ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉండే విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం విడి, బిల్డర్ల ఖర్చు పెరుగుదల నుండి గృహ కొనుగోలుదారులను రక్షించడానికి తప్పనిసరిగా పారదర్శక విధానాన్ని అమలు చేయాలనీ, హోర్డింగ్ మరియు కార్టెల్ కార్యకలాపాలపై పారదర్శక దర్యాప్తు చేయాలనీ, టిడిఆర్ జారీలను వెంటనే పునఃప్రారంభించాలని ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్ చేసారు.

# మున్సిపల్ ఎన్నికలే బీసీల రాజకీయ శక్తి ప్రతిబింబించేలా ఉండాలి..

- "బీసీల ఓటు బీసీలకే" నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా రగిలిద్దాం
- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 09:** రాష్ట్రంలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు బీసీల రాజకీయ ఐక్యతను, శక్తిని చాటి చెప్పే చారిత్రక అవకాశమని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుంద్ర కుమారస్వామి పిలుపునిచ్చారు.

బీసీ అభ్యర్థులు రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో పోటీ చేసి, బీసీల ఓట్లు బీసీలకే వేసుకుని తమ పవర్‌ను స్పష్టంగా చూపించాలని ఆయన పిలుపునిచ్చారు.

సోమవారం జాతీయ బీసీ దళ్ కార్యాలయంలో, కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ,

"దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా దోపిడీకి గురవుతున్నారు. ఈ పరిస్థితి నుంచి విముక్తి కావాలంటే రాజకీయంగా విజయ డంక మోగించాల్సిందే. మున్సిపల్ ఎన్నికలే ఆ ఆరంభానికి వేదిక కావాలి" అని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లలో జరుగుతున్న ఎన్నికలను బీసీల రాజకీయ ఐక్యతకు ప్రతీకగా మార్చుకోవాలని ఆయన కోరారు.

"బీసీల ఓటు బీసీలకే" అనే నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపిస్తూ, బీసీలు ఐక్యంగా పోరాడగలరని, ఐక్యంగా ఉన్నారని దేశానికి బలమైన సంకేతాన్ని పంపాల్సిన సమయం ఇదేనని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని బీసీ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.బీసీ ఓటర్లు ఐక్యంగా ముందుకు వచ్చి, తమ ఓటు శక్తిని రాజకీయ అధికారం సాధించే దిశగా మలచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కావని,

రాజ్యాధికార సాధనకు దారితీసే రాజకీయ ఉద్యమానికి తొలి అడుగు కావాలని, బీసీల ఆత్మగౌరవం, స్వాభిమానం ప్రతిబింబించేలా తీర్పు రావాలని కుమారస్వామి ఆకాంక్ష వ్యక్తం చేశారు.బీసీలు ఐక్యమైతే అధికారాన్ని సాధించగలరని నిరూపించే చారిత్రక ఘట్టంగా ఈ మున్సిపల్ ఎన్నికలు నిలవాలి అని ఆయన పిలుపునిచ్చారు

# రాజమండ్రి జైలు నుంచి గుంటూరు జైలుకు రాంబాబు బదిలీ !



**భారతీయ వెలుగు ప్రతినిధి గుంటూరు** అంబటి రాంబాబు క్యాంప్ రాజమండ్రి జైలు నుంచి గుంటూరు జైలుకు మారింది. గతంలో ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నప్పుడు పోలీసులు పెట్టిన బారికేడ్లను తోసేసి..పోలీసులపై చిందులు తొక్కారు. ఈ అంశంపై నమోదు అయిన కేసులో రాజమండ్రి జైల్లో ఉన్న ఆయనను పీటీ వారెంట్ కింద గుంటూరు కోర్టులో హాజరు పరిచారు. కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. గుంటూరు కోర్టుకు తీసుకు వచ్చేటప్పుడు పోలీసులు అంబటి రాంబాబుకు రక్షణగా నిలిచారు. ఆయనపై కోడిగుడ్లు, టమాటాలు విసిరుతారన్న అనుమానంతో చుట్టూ సేఫ్ గార్డులు పట్టుకుని నిలబడ్డారు. వాటి మధ్య నుంచి అంబటి రాంబాబు కోర్టుకు వెళ్లారు. కొత్త కేసులో రిమాండ్ విధించడంతో గుంటూరు కోర్టుకు తరలించారు. ఇక నుంచి ఆయనను పరామర్శించాలనుకున్న వారు.. గుంటూరు కోర్టులోనే పరామర్శించవచ్చు.

అంబటి రాంబాబుపై కేవలం చంద్రబాబును దూషించిన అంశంలోనే రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. వాటిని కొట్టి వేయాలని ఆయన కోర్టును ఆశ్రయించారు. ఒక వేళ కోర్టు క్వాష్ చేయకపోతే అన్ని కేసుల్లో పీటీ వారెంట్లు జారీ చేస్తే.. కనీసం మరో ఏడాది పాటు బయటకు వచ్చే అవకాశం ఉండదని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో ఆయనపై ఇతర కేసులు కూడా ఉన్నాయి. పలుమార్లు పోలీసులపై రుబాబు చేసి.. దమ్ముంటే అరెస్టు చేసుకోండి అని సవాళ్లు చేసిన కేసులు ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి..

» ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ఆవిర్భవం
» పార్టీ గుర్తింపు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు
» ఏప్రిల్‌లో పార్టీని అధికారికంగా ప్రకటించనున్న కవిత
» సామాజిక తెలంగాణ పార్టీ..
» వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పోటీకి సై..



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందనుంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం గత నెలలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని ప్రక్రియలు సజావుగా పూర్తయితే వచ్చే ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో పార్టీని లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన తర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, సొంత రాజకీయ వేదిక ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'జాగృతి జనంబాట' పేరుతో ప్రజల్లోకి వెళ్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటున్నారు. పార్టీ విధానాల రూపకల్పన కోసం వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించేందుకు 50 కమిటీలను ఏర్పాటు చేశారు. "సామాజిక తెలంగాణ" సాధనే లక్ష్యంగా తన పార్టీ పనిచేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కవిత ఇప్పటికే స్పష్టం చేశారు.

ఈసీఐ నుంచి పార్టీకి సకాలంలో గుర్తింపు లభిస్తే త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల బరిలోనూ నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీ వ్యూహాల రూపకల్పనలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాత్ర కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని, పార్టీ ప్రకటనకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నానని కవిత ఇటీవల వ్యాఖ్యానించడం ఈ పరిణామాలకు బలం చేకూరుస్తోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మైనర్ బాలికపై అఘాయిత్యం: నిందితుడికి 20 ఏళ్ల కఠిన శిక్ష

- 20 వేల రూ పాయల జరిమానా
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా




**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో, వికారాబాద్, ఫిబ్రవరి:9,** వికారాబాద్ జిల్లాలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 20వేల రూపాయల జరిమానా విధిస్తూ వికారాబాద్ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా సోమవారం వెల్లడించారు. 2023లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెం: 150/2023 ప్రకారం, వికారాబాద్ మండలానికి చెందిన అత్వెల్లి నరేందర్ (అలియాస్ నరేష్) అనే వ్యక్తి ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై పోలీసులు పోక్సో చట్టం, ఇతర ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు.ఈ కేసు విచారణ వికారాబాద్ లోని మొదటి అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు గౌరవ న్యాయమూర్తి సి.హెచ్. చంద్ర కిషోర్ సమక్షంలో జరిగింది. పోలీస్ అధికారులు సమర్పించిన శాస్త్రీయ సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి, నిందితుడిపై నేరం రుజువు కావడంతో అతనికి 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 20వేల రూపాయల జరిమానా విధించారు. అంతేకాకుండా, బాధితురాలి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పరంగా 5 లక్షల నష్టపరిహారాన్ని (విక్టిమ్ కంపెన్సేషన్) అందజేయాలని కోర్టు ఆదేశించింది. నిందితుడికి కఠిన శిక్ష పడేలా పకడ్బందీగా వ్యవహరించిన అధికారులను సిబ్బందిని ఎస్పీ స్నేహ మెహ్రా ప్రత్యేకంగా అభినందించారు. నాటి దర్యాప్తు అధికారులు టి.శ్రీను (అప్పటి వికారాబాద్ సి.ఐ), బి.వి. సత్యనారాయణ (అప్పటి వికారాబాద్ ఎస్‌డిపిఓ), అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మెరాజ్ ఫిర్దోస్, ప్రస్తుత సీఐ కె.రఘు కుమార్, కోర్టు లైజనింగ్ ఎస్. నిరంజన్ గౌడ్, భరోసా సెంటర్ ప్రతినిధులు శ్వేత ఎస్ఐ, కీర్తి ఆకుల, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ ఎల్. నరేందర్ ఏ.ఎస్.ఐ, జి. మణిక్ ప్రభు పీసీ లను ఎస్పీ ప్రశంసించారు. మహిళలు, చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, నేరాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

# రోజురోజుకు పెరిగిపోతున్న హనుమంతుడు..

- ఆలయ రహస్యం ఓ అద్భుతం..!
- పై కప్పు లేని గుడి
- ఒక్కసారి దర్శిస్తే పోలే ..!!




**భారతీయ వెలుగు తమిళనాడు ప్రతినిధి**
మన దేశంలో హనుమాన్ ఆలయాలకు కొరత లేదు. కానీ, తమిళనాడులోని నమక్కల్ జిల్లాలోని నమక్కల్ హనుమాన్ ఆలయం మాత్రం యావత్ దేశం దృష్టిని ఆకర్షిస్తోంది. దీనికి కారణం ఇక్కడి హనుమాన్ విగ్రహం రోజురోజుకూ పరిమాణంలో పెరుగుతుండటమేనని భక్తులు చెబుతున్నారు.అందుకు అనుకూలంగానే ఇక్కడ హనుమంతుడికి పై కప్పు, గోపురం లేకుండానే ఉన్నాడు. దాదాపు 20 అడుగుల పొడవున్న ఈ భారీ ఏకశిలా విగ్రహం బహిరంగ ఆకాశం కింద అంత ఎత్తున నిలబడి ఉంటాడు.విశేషం ఏంటంటే..ఇక్కడ వెలసిన హనుమంతుడి విగ్రహానికి పైకప్పు నిర్మించడానికి గతంలో చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని స్థానికులు చెబుతారు. విగ్రహం నిరంతరం పెరుగుతూ ఉండటం వల్ల దానిపై పైకప్పు వేయడం సాధ్యం కాదని ఇక్కడి పూజారులు, భక్తులు గట్టిగా నమ్ముతారు. హనుమంతుడికి ఎదురుగా ఉన్న లక్ష్మీ నరసింహా స్వామి ఆలయానికి కూడా పైకప్పు లేకపోవడం మరో ఆశ్చర్యం.

**- నరసింహుడి ముందు చేతులు జోడించి నిలబడి ఉన్న ఆంజనేయుడు**

దాదాపు 1500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం నామక్కల్ కొండల దిగువన ఉంది. ఇక్కడ, ఆంజనేయుడు చేతులు ముడుచుకున్న భంగిమలో భక్తులకు దర్శనమిస్తాడు. పురాణాల ప్రకారం హిరణ్యకశిపుడి మరణం తర్వాత ఈ ప్రదేశంలో నరసింహుడు కనిపించినప్పుడు, ఆంజనేయుడు తన దర్శనం కోసం ఇక్కడకు వచ్చాడని చెబుతారు. అందుకే హనుమంతుడు నరసింహుడిని దర్శనం చేసుకోవడానికి వీలుగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.
ఈ ఆలయాన్ని సందర్శించడం వల్ల ఆధ్యాత్మిక శాంతి లభించడమే కాకుండా వ్యక్తిగత జీవితంలోని అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని నమ్ముతారు. చెడు అలవాట్లు లేదా మానసిక బలహీనతతో బాధపడేవారు ఇక్కడ ప్రార్థిస్తే అవి త్వరలోనే తొలగిపోతాయని కూడా నమ్ముతారు.
16వ శతాబ్దంలో రామచంద్ర నాయక్ నిర్మించిన నామగిరి కోట, ఆలయానికి సమీపంలో ఉన్న పర్యాటక ఆకర్షణ. ఇక్కడి రాతి శిల్పాలు, కొండపై ఉన్న ఎనిమిది చెరువులు అందరినీ ఆకర్షిస్తాయి. హనుమాన్ జయంతి, శ్రీరామనవమి సమయంలో ఇక్కడ పండుగ ఘనంగా జరుగుతుంది. మీరు ఎప్పుడైనా తమిళనాడును సందర్శిస్తే, సేలం మార్గంలో ఉన్న ఈ అద్భుతమైన ఆలయాన్ని సందర్శించడం మర్చిపోవద్దు.

# పాపిరెడ్డి నగర్ కాలనీ మహిళ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తా... పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



పాపిరెడ్డి నగర్ కాలనీ మహిళ భవన నిర్మాణానికి ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. కూకట్పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ లో మహిళ భవనం నిర్మాణం కొరకు పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ( ఎస్ డి ఎఫ్ నిధులతో ) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , నార్నె శ్రీనివాసరావుతో కలిసి మహిళ సోదరీమణులకు చైర్మన్ ఆరెకపూడి గాంధీ సోమవారం అందజేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పాపిరెడ్డి నగర్ కాలనీ లో అభివృద్ధిలో భాగంగా మహిళ సోదరీమణుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో మహిళ భవనం నిర్మాణము కొరకు పది లక్షల రూపాయల ఎమ్మెల్యే నిధులు మంజూరు కాగానే మహిళ భవనం ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,మహిళ సోదరీమణులు చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ భవనం ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. కూకట్పల్లి డివిజన్ నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని చైర్మన్ గాంధీ తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పద్మావతి, శోభారాణి, పద్మ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో.. ఎన్నికలు జరిగే మున్సిపల్స్ & కార్పొరేషన్స్ పట్టణాల్లో

» విద్యాసంస్థలు, ప్రభుత్వ ప్రవేట్ సంస్థలకు సెలవులు

» జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో, తెలంగాణ,ఫిబ్రవరి: 9,**
తెలంగాణా రాష్ట్రములోని అన్ని జిల్లాల పరుదుల్లోని మున్సిపల్స్116, మున్సిపల్ కార్పొరేషన్స్7 నందు నిర్వహిస్తున్న ఎన్నికల సందర్భంగా ఆయా పట్టణాల్లో అన్ని విద్యా సంస్థలు, ప్రభుత్వ ప్రవేట్ చిన్నతరహా, పెద్ద పరిశ్రమలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల తో సెలవు దినాలను జిల్లా కలెక్టర్ ఽ జిల్లా ఎన్నికల అధికారి ప్రతిక్ జైన్ సోమవారం ప్రకటించారు. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికలు 2026 పోలింగ్ దినం సంబంధిత తేదీలకు సెలవుల ప్రకటన వివరాలు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, రాష్ట్రము లోనీ అన్ని జిల్లాలతో పాటు,వికారాబాద్ జిల్లాలోని (04) మున్సిపాలిటీలకు 2వ సాధారణ ఎన్నికల పోలింగ్ 11.02.2026 (బుధవారం) న జరగనుంది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఎన్నికల ప్రాంతాల్లోని ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు క్రింది విధంగా సెలవులు ప్రకటించ బడుతున్నాయి: పోలింగ్ దినం (11.02.2026): ఎన్నికల ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు ప్రజా సెలవు ప్రకటించబడింది. చెల్లింపు సెలవు
ఎన్నికల ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, సంస్థానాలు, పార్మ్లకు చెల్లింపు సెలవు ప్రకటించబడింది, తద్వారా ఉద్యోగులు తమ ఓటు హక్కు ను వినియోగించుకోగలరు. పోలింగ్‌కు ముందురోజు (10.02.2026):
ఎన్నికల ప్రాంతాల్లోని మున్సిపాలిటీ ప్రధాన కార్యాలయాల్లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటించబడింది. కౌంటింగ్ దినం (13.02.2026):కౌంటింగ్‌కు ఉపయోగించే భవనాలకు నెగోటిషల్ ఇంస్ట్రు మెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం స్థానిక సెలవు ప్రకటించబడింది. పై సెలవులు యు ఎల్ బి ఎన్నికలు, 2026కు సంబంధించిన ఎన్నికల ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయి. సంబంధిత అధికారులు పై ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఽ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ ఆదేశించారు.

# ఘనంగా మహా బోధి ప్రీ స్కూల్ మూడవ వార్షికోత్సవ వేడుకలు...




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్లో గల మహా బోధి ప్రీ స్కూల్ మూడవ సంవత్సర వార్షికోత్సవం వివేకానంద నగర్ అపార్ట్మెంట్స్ కమ్యూనిటీ హాల్లో డైరెక్టర్ గుండడి రవీందర్ కుమార్ ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి వెస్ట్ సాయి నగర్ అధ్యక్షులు జి ప్రభాకర్, ఫౌండర్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు దశమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహా బోధి ప్రీ స్కూలు ఫౌండర్ రవికుమార్ ప్రిన్సిపల్ లావణ్య ఆధ్వర్యంలో చిన్నారి పిల్లలకు విద్య బోధించడం పిల్లలకు ఆటపాటలతో క్రీడలతో చిన్నారులు ఉత్సాహంగా ఉండటానికి టీచర్స్ ఎంతో జాగ్రత్తగా పిల్లలను చూసుకొని విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారనీ కొనియాడారు. ముఖ్యంగా ప్రీ స్కూల్లో మంచిగా పునాది పటిష్టంగా ఉంచడానికి స్కూల్ యజమాన్యం టీచర్స్ ఎంతో శ్రద్ధతో పిల్లలకు మంచి గుణగణాలతో ముందుకు తీసుకెళ్తూ శ్రద్ధతో చూసుకుంటున్నారని స్కూలు యజమాన్యానికి టీచర్లకు చిన్నారులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# 16న కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ

**భారతీయ వెలుగు, హైదరాబాద్,ఫిబ్రవరి 09:**
కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 16వ తేదీన సోమవారం మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లపై సోమవారం శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ సత్యనారాయణ, మాజీ జడ్పిటీసీ అంబటి వీరభద్రం, ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లికార్జున్, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, కురవి ఎంపిడిఓ వీరబాబు, కురవి గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయలక్ష్మీ, తదితర అధికారులను,



ప్రజా ప్రతినిధులను, కలిసి చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 4వేల మందికి పైగా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు మహాబూబాబాద్ జిల్లా కురవి లోని కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు, సేవా సమితి ఉపాధ్యక్షులు కాసుల మల్లికార్జున్, మార్గం విజయ్ పటేల్, మించు ఆనంద్ రావు, నర్రా సాయికిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ మున్సిపాలిటీలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఎన్నికల ప్రచారం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు టిపిసిసి ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తూప్రాన్ మున్సిపాలిటీ అబ్జర్వర్ బండి రమేష్ గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తుంకుంట నర్సారెడ్డి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపాలిటీలలోని 16మంది అభ్యర్థుల తరుపున ఎన్నికల ప్రచారంలోపాల్గొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, అరవింద్ రెడ్డి, నితీష్ గౌడ్, గాదే శివ చౌదరి,హరిప్రసాద్ నాయుడు,కుక్కల రమేష్, వినయ్, శ్రావణ్, అహ్మద్, రాజ్ కుమార్, నవీధ ఖాన్, రాకేష్ కిరణ్, బాలు,హర్ష, వాసు, అజయ్, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

# స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు సాధించాలి

**అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పథకాలు**
**క్వాంటమ్ కంప్యూటర్లు ఎగుమతి చేసే స్థాయికి ఏపి**
**జిల్లాస్థాయిలో కలెక్టర్లు, మంత్రులు సమన్వయంతో సాగాలి**
**అధికారులు, కార్యదర్శులు, మంత్రులతో సిఎం చంద్రబాబు**

ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు. జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. విశాఖలో గూగుల్ తో పాటు ఇతర సంస్థలు కూడా డేటా సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నాయి.. మొత్తం 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లు రాబోతున్నాయి.. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీకి కూడా కార్యాచరణ మొదలైందిఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ
అంశాలపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలల కోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు. సమావేశంలో స్త్రీ శక్తి పథకం విజయవంతమైన అమలుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో ఏపీఎస్‌ఆర్టీసీ పనితీరుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ఈ ప్రశంసలపై సంతోషం వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి.. తమకు బాధ్యత మరింత పెరిగిందన్నారు.స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల మంది మహిళా ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సేవలను ఏపీఎస్‌ఆర్టీసీ విజయవంతంగా అందించిందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని కేవలం బరువుగా కాకుండా బాధ్యతగా స్వీకరించి సేవలు అందిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను మహిళలకు అందిస్తామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ ఇంటి దగ్గర ఉన్న హెలిప్యాడ్ భూమిపై ఆరా తీశారు. జగన్ ఇంటి పక్కన ఉన్న హెలిప్యాడ్ కోసం భూమిని బలవంతంగా లాక్కున్నారు.. ప్రైవేట్ వ్యక్తికి దగ్గర కొనుక్కున్న భూమిని హెలిప్యాడ్ కోసం ఇవ్వనంటే.. బెదిరించారు.. అయినా ఇవ్వకపోతే.. 22-ఎలో పెట్టారు.. ప్రైవేట్ ల్యాండ్ ను దుర్మార్గంగా లాక్కున్నారు.. చట్టాలు చేయాల్సిన ముఖ్యమంత్రి, చట్టాలను అమలు చేయాల్సిన వ్యక్తి ప్రైవేట్ వ్యక్తి భూమిని ఇల్లీగల్ గా 22-ఎలో పెట్టాడు.. ఇది పరాకాష్ట కాదా? అని ప్రశ్నించారు. ఐదేళ్లు అవుతున్న అతనికి విముక్తి కలగలేదని తెలిపారు. మొన్న కలిసి అన్ని వివరాలు ఇచ్చారు.. భూములపై అప్పటి పాలకులు ఎంత దుర్మార్గంగా వ్యవహరించారు అనే దానిపై అందరూ ఆలోచించాలని చంద్రబాబు పేర్కొన్నారు.ఇక, రెవెన్యూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్రవ్యాప్తంగా ఇస్తున్నాం.. భూ వివాదాలు లేకుండా.. పకడ్బందీగా సర్వే ప్రక్రియ చేపడుతున్నాం.. క్యూఆర్ కోడ్ సహా ఇతర భద్రతా ఫీచర్లతో పాస్ పుస్తకాలను అందజేస్తున్నాం..

# 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్

**- మాతాశిశు ఆరోగ్యానికి పెద్దపీట**
**- సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

'సంజీవని' ద్వారా జులై నాటికి 66 లక్షల హైరిస్క్ కేసుల హెల్త్ స్క్రీనింగ్ చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కేర్ అండ్ గ్రో ద్వారా మాతాశిశు ఆరోగ్యం, పెరుగుదల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. జనాభా నిర్వహణ, సంజీవని ప్రాజెక్టు, పౌష్టికాహారంపై సోమవారం సీఎం చంద్రబాబు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. మాతాశిశువులకు పౌష్టికాహారంతోపాటు సప్లిమెంట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం, అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందేలా చూడాలి. సాధారణ ప్రసవాలు పెరిగేలా, సిజేరియన్లు తగ్గేలా చూడాలి. 60 ఏళ్లు దాటితే ఏ పనీ చేయలేమన్న సైకాలజీని ప్రజల్లో మార్చాలి. వివిధ వర్గాలతో అధికారులు మాట్లాడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఫ్యామిలీ కార్డు బెనిఫిట్ సిస్టం ద్వారా జూన్ నాటికి సమగ్ర కార్డులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలి. వచ్చే ఏడాది ఎయిడ్స్ ఫ్రీ ఏపీగా డిక్లేర్ చేస్తాం.జనాభా విషయంలో చాలా దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరిగింది. యూరప్‌లోని 20 దేశాల్లో ఏజింగ్ సమస్యతో సామాజిక వేడుకలు లేవు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

# అభిమానం అంటే ఇది..



**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అందోలు-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఆకుల చిట్టిబాబు ఓ యువకుడు చేస్తున్న విచిత్ర ప్రచారానికి అందరూ అభిమానం అంటే ఇదిరా అని అనుకుంటున్నారు.ఇంతకీ ఆ యువకుడు చేస్తున్న ప్రచారం ఏంటంటే తన సైకిల్ కు కాంగ్రెస్ పార్టీ జెండాలతో పాటు కౌన్సిలర్ కు పోటీ చేస్తున్న చిట్టిబాబు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఫోటోలతో కూడిన కటౌట్లతో ప్రచార రథంగా తయారు చేసుకున్నాడు. రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు 15వ వార్డు పరిధిలోని వీధి వీధి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్నాడు. అతడు ప్రత్యేకంగా ఫోన్లో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికి సంబంధించిన పాటలను డౌన్లోడ్ చేసుకుని తమ సైకిల్ ప్రచారం ద్వారా అందరికీ వినిపిస్తూ కౌన్సిలర్ అభ్యర్థి చిట్టిబాబు అలాగే పార్టీ పై తన అభిమానాన్ని చాటుకుంటున్నాడు.

# ఎండోమెంట్ కమిషనర్ కు మహా జాతర ఆహ్వాన పత్రిక



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం తో పాటు అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో ఈనెల 14,15, 16 తేదీల్లో నిర్వహించు మహాశివరాత్రి జాతరకు రావలసిందిగా హైదరాబాద్ ఎండోమెంట్ కమిషనర్ హరీష్ కు రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి అధికారికంగా ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆశీర్వచనం గావించి, స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహాశివరాత్రి జాతర నిర్వహణపై ఈవోను వివరాలు అడిగి తెలుసుకొని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# 2వ వార్డులో ఏనుగు జ్యోతిని ఆశీర్వదిస్తున్న ప్రజలు

**- వార్డు అభివృద్ధికి పట్టం కట్టండి**
**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం**





**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లె 2వ వార్డులో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వార్డు అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న ఏనుగు జ్యోతి తిరుపతి రెడ్డికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని, ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థిని స్థానికులు ఆప్యాయంగా ఆహ్వానిస్తూ తమ ఆశీర్వాదాలు అందిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ యువత, వృద్ధులు, మహిళలు ఏనుగు జ్యోతికి మద్దతుగా నిలుస్తున్నారని, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వార్డు ప్రజలకు పూర్తి సహకారం అందించే వారికే తమ ఓటు అని ముక్తకంఠంతో వార్డు ప్రజలు చెబుతున్నారని, గతంలో ఏనుగు కుటుంబం చేసిన సేవలను గుర్తిస్తున్నారని, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం వార్డు అభ్యర్థిని ఏనుగు జ్యోతి కృషి చేస్తానని చెప్పడం జరిగిందని, ఏనుగు జ్యోతి గెలుపు 2వ వార్డ్ లో ఖాయమని, గెలుపును ఎవరు ఆపలేరని సదానందం ఆశాభావం వ్యక్తం చేశారు.

# దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కార్మికులు పాల్గొనాలి

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 9:**



ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సోమవారం ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ఎరవెల్లి ముత్యంరావు, సిహెచ్.ఉపేందర్, చిలుక శంకర్, భూమల్ల చందర్, ఇజ్జగిరి భూమయ్య, ఆర్.లక్ష్మణ్, రాజమల్లు,దామోదర్ రెడ్డి, శ్రీనివాస్, గీట్ల లక్ష్మారెడ్డి, పి. నాగభూషణం, చింతల సత్యం మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాలుగా భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు నష్టం చేస్తూ యాజమాన్యాలకు, పెట్టుబడుదారులకు లాభం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, వీటి మూలంగా సమ్మె హక్కు నిర్వీర్యం కావడం, పని గంటలు 12 గంటలకు పెరగడం, వేతనాల పెంపు, కార్మికుల సంక్షేమం లేకుండా పోతుందన్నారు. కార్మికులపై పని భారం, అభద్రత పెరుగుతుందని, కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ అసాధ్యం అవుతుందని అన్నారు. కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ప్రమాదకరమైన లేబర్ కోడ్ల ను రద్దు చేసి, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక, సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేయాలని పిలుపునిచ్చాయని,అందులో భాగంగా జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాచారి, ఎస్.శంకర్, దగ్గుల సత్యం, మహేందర్, డి రాఘవరెడ్డి, కాదాసి మల్లేష్ , ఆడెపు రమేష్, రాజకుమార్, గుండు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో తుఫాన్... 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి యోభుషి ఆర్యన్ కౌశిక్ దూకుడు

**జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పట్టణ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో 7వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో నిలిచిన యువ నాయకుడు యోభుషి ఆర్యన్ కౌశిక్ ప్రచారంలో దూకుడుగా ముందుకు సాగుతూ ఎన్నికల రణరంగాన్ని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాభిమానంతో ఆయన ప్రచారం ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.

గడప గడపకూ చేరుతున్న అభ్యర్థి

ఆర్యన్ కౌశిక్ ఎన్నికల ప్రచారాన్ని కేవలం నినాదాలకే పరిమితం చేయకుండా, గడప గడపకూ వెళ్లి ప్రజలతో నేరుగా మమేకమవుతూ కొనసాగిస్తున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, వాటికి తక్షణ పరిష్కార మార్గాలను వివరించడం ఆయన ప్రచారానికి ప్రధాన బలం అవుతోంది. ప్రజలతో నేరుగా సంభాషించే ఈ విధానం వల్ల ఆయనపై విశ్వాసం మరింత పెరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.

సమస్యలపై స్పష్టమైన హామీ



7వ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, రోడ్ల దుస్థితి, వీధిదీపాల లేమి, పారిశుధ్య సమస్యలు, పేదల గృహ సమస్యలు వంటి అనేక అంశాలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని గుర్తించిన ఆర్యన్ కౌశిక్, వీటన్నింటికీ సమగ్ర పరిష్కారాలు చూపుతానని హామీ ఇస్తున్నారు. కౌన్సిలర్‌గా గెలిచిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పనులు ప్రారంభిస్తానని స్పష్టంగా చెబుతున్నారు.

యువత -- మహిళలు -- వృద్ధులపై ప్రత్యేక దృష్టి

ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ వారి సమస్యలను ప్రత్యేకంగా తెలుసుకుంటున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా శిక్షణా కార్యక్రమాలు, మహిళల భద్రతకు ప్రాధాన్యం, వృద్ధులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తన లక్ష్యమని తెలిపారు. వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ఆలోచనతో ముందుకు సాగుతున్నారు.

బీఆర్ఎస్ పాలనలో సంక్షేమం -- అభివృద్ధి

ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, దళిత బంధు, రైతుల రుణమాఫీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను గుర్తు చేశారు. ఈ పథకాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, అదే అభివృద్ధిని జమ్మికుంట పట్టణానికి తీసుకురావాలన్నదే తన సంకల్పమని తెలిపారు.

ప్రజల నుంచి పెరుగుతున్న మద్దతు

ఆర్యన్ కౌశిక్ ప్రచారానికి 7వ వార్డు ప్రజల నుంచి విస్తృత స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనడం, బీఆర్ఎస్ జెండాలు ఎగరవేయడం, ర్యాలీల్లో భారీగా పాల్గొనడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. యువ నాయకుడిగా ఆయన చూపిస్తున్న చురుకుదనం, అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకట్టుకుంటోందని స్థానికులు పేర్కొంటున్నారు.

"మాట కాదు -- పని నా విధానం"

ఈ సందర్భంగా ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ, "7వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలతో కాదు, పనులతోనే ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా పనిచేస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు.

ప్రత్యర్థులకు గట్టి సవాల్

మొత్తంగా జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి యోభుషి ఆర్యన్ కౌశిక్ ప్రచారంలో స్పష్టమైన ఆధిక్యతతో ముందుకు సాగుతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రజాభిమానమే తన ఆయుధంగా ఆయన విజయ దిశగా దూసుకుపోతున్నారని స్థానిక రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ముందస్తు అనుమతి లేకుండా సభలు సమావేశాలు పెట్టరాదు

**- ఈనెల 9 నుండి 11 వరకు వేములవాడలో నిషేధాజ్ఞలు**
**- పట్టణ సిఐ వీరప్రసాద్**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీస్ శాఖ తరపున ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు పెట్టరాదని పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సీఐ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన మేరకు వేములవాడ మున్సిపాలిటీకి 2వ సాధారణ ఎన్నికలు ఈనెల 11న ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడతాయని ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరుగుటకు, ప్రజా శాంతి భద్రతలు కాపాడుటకు, భారతీయ నాగరిక సురక్షా సంహిత 2023 సెక్షన్ 163 ప్రకారం మున్సిపల్ పరిధిలో నిషేధాజ్ఞలు విధించినట్లు ఆయన



తెలిపారు. ఈనెల 9 నుండి 11 వరకు ఎన్నికల ప్రక్రియ పూర్తయి వరకు అమలులో ఉంటాయని, ముందస్తు అనుమతి లేకుండా ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ మంది ఒకచోట గుమి గూడరాదని, కర్రలు, కత్తులు, లాఠీలు, రాళ్లు, తుపాకులు లేదా ఏ ఇతర ప్రమాదకర ఆయుధాలను మోసుకెళ్లడం నిషేధమని, ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు, మైకులు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ వినియోగించరాదు. ఓటర్లను భయపెట్టే విధంగా లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే ఏ చర్య అయినా కఠినంగా నిషేధించబడిందని, పోలింగ్ ప్రాంతాలలో సినిమాటోగ్రాఫ్, టెలివిజన్ లేదా ఇతర ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల నిశ్శబ్ద కాలంలో, సంగీత కచేరీలు, నాటకాలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయడం నిషేధమని నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించి, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని సీఐ కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 163 బీ ఎన్ ఎస్

**- ప్రశాంత ఎన్నికల నిర్వహణే లక్ష్యం : పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్**

**భారతీయ వెలుగు ప్రతినిధి కరీంనగర్ : ఫిబ్రవరి 9**

రానున్న మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో శాంతియుత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో 163 బీ ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ (గతంలో 144 సెక్షన్) ను అమలు చేస్తూ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ ఆలం, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రజా శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండేందుకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించేందుకు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటంపై నిషేధం విధించబడింది.



అమలులో ఉండే ప్రాంతాలు

ఈ నిషేధాజ్ఞలు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముఖ్య మున్సిపాలిటీలకు వర్తించనున్నాయి.

1 కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్
2 చొప్పదండి మున్సిపాలిటీ
3 హుజూరాబాద్ మున్సిపాలిటీ
4 జమ్మికుంట మున్సిపాలిటీ

ఈ ప్రాంతాల్లో ఎన్నికల సమయంలో ఎలాంటి గందరగోళ పరిస్థితులు ఏర్పడకుండా, ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు.

నిషేధాజ్ఞల అమలు సమయం

పోలీస్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు,
ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి
ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు

ఈ నిషేధాజ్ఞలు పూర్తిస్థాయిలో అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, గుంపులుగా చేరడం నిషిద్ధమని స్పష్టం చేశారు.

అనుమతులు తప్పనిసరి

ఎన్నికల సమయంలో ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు, కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని పోలీస్ శాఖ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా నిర్వహించే కార్యక్రమాలను చట్టవిరుద్ధంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల సహకారం అవసరం

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగాలంటే ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మకుండా, చట్టాన్ని గౌరవిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

ఉల్లంఘనపై కఠిన చర్యలు

163 బీ ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ప్రజా శాంతికి భంగం కలిగించే ప్రయత్నాలు చేసే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ముఖ్య ఉద్దేశ్యం ఇదే...

ప్రజా శాంతి భద్రతలను కాపాడటం, ఓటర్లు భయపడకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడం,ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశమని సీపీ గౌస్ ఆలం తెలిపారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీలేఖను ఆశీర్వదించండి**
**- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్**

**భారతీయ వెలుగు హుజురాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం తోనే హుజురాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ఎన్నికల్లో అభివృద్ధి పటం కట్టి



కాంగ్రెస్ పార్టీ 22వ వార్డు అభ్యర్థి శ్రీలేఖను ఆశీర్వదించి గెలిపించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఓటర్లను కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 22వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. వడ్లూరి శ్రీలేఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే నాయకురాలిగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/2N40320
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

# కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి -- అభివృద్ధికి సహకరించండి

**– హుజురాబాద్ మరో రాయలసీమ కావొద్దు : మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 9**

పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనతో రాష్ట్రం నష్టపోయిందని, ఆ దోపిడీ పాలనకు చెక్ పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హుజురాబాద్ ప్రాంతం మరో రాయలసీమగా మారకూడదని, సెంటిమెంట్ రాజకీయాలతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను ఇక సహించబోమని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సీఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ పబ్లిక్ మీటింగ్‌లో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు పట్టణం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి కాంగ్రెస్‌కు తమ మద్దతు ప్రకటించారు.

గాంధీ చౌరస్తాతో విడదీయలేని



అనుబంధం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తొలిసారి ఎమ్మెల్యే అయిన నాటి నుంచే ఈ ప్రాంతంతో తనకు బలమైన అనుబంధం ఉందన్నారు. గతంలో అనేక ప్రజా సమస్యలపై ఇదే గాంధీ చౌరస్తాలో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించామని గుర్తు చేశారు. అప్పట్లో ప్రజల కోసం చేసిన పోరాటాలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుగా రూపుదిద్దుకున్నాయని తెలిపారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలన అంటే దోపిడీ

పదేళ్ల పాటు బీఆర్ఎస్ నాయకులు అరాచక, దోపిడీ పాలన సాగించారని విమర్శించారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా, అధికారాన్ని వ్యక్తిగత లాభాలకు వాడుకున్నారని ఆరోపించారు. దానికి పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు.

సెంటిమెంట్ రాజకీయాలకు చెక్



హుజురాబాద్ ప్రజలు మరోసారి సెంటిమెంట్ పేరుతో మోసపోవద్దని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి కావాలంటే మాటలు కాదు, చేతలే అవసరమని స్పష్టం చేశారు. ఈ ప్రాంతాన్ని కావాలని వెనక్కి నెట్టే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎప్పటికీ సహించదన్నారు.

ఎమ్మెల్యేపై తీవ్ర విమర్శలు

ప్రస్తుత ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండడని, టీవీలు, ఫోన్లలో మాత్రమే కనిపిస్తారని తీవ్రంగా ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై స్పందించని ఎమ్మెల్యేతో ఈ ప్రాంతానికి ఏ ప్రయోజనం లేదని వ్యాఖ్యానించారు.

ప్రణవ్ నాయకత్వంలో అభివృద్ధి హామీ

జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే, ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడి వొడితల ప్రణవ్ నాయకత్వంలో హుజురాబాద్ ప్రాంతానికి భారీ నిధులు కేటాయించే బాధ్యతను తానే తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడదన్నారు.

బెదిరింపు రాజకీయాలకు తావులేదు

హుజురాబాద్‌లో బెదిరింపు రాజకీయాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో భయభ్రాంతులకు స్థానం లేదని, కాంగ్రెస్ పార్టీ ప్రజల రక్షణగా నిలుస్తుందన్నారు.

నేతన్నలు, వ్యాపారస్థులకు అండ

నేతన్నలు, వ్యాపారస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, అన్ని వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, ఆరుకాల వీరేశలింగం, సాయిని రవి, సారంగపాణి, పొనగంటి మల్లయ్య, పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాళ్లు, 30 వార్డుల నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

# సాయి ఆశ్రమంలో మానవతా విలువలకు ప్రతీకగా అడ్డాల మిహిరాబాయి రెండో జన్మదినోత్సవ వేడుకలు

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 9**

జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన త్రిప్పారపు పురుషోత్తం రావు కూతురు అడ్డాల ప్రియాంక, అల్లుడు రాఘవేంద్ర ముద్దుల ఏకైక కూతురు అడ్డాల మిహిరాబాయి రెండో జన్మదినోత్సవ వేడుకలు జమ్మికుంటలోని సాయి ఆశ్రమంలో దివ్యాంగ పిల్లల సమక్షంలో అత్యంత ఘనంగా, ఆత్మీయంగా నిర్వహించారు.

సాధారణంగా కుటుంబ సభ్యులతో మాత్రమే జరుపుకునే జన్మదిన వేడుకలను, సమాజానికి సేవ చేసే కార్యక్రమంగా మలచుతూ, దివ్యాంగ పిల్లల మధ్య ఈ వేడుకలను నిర్వహించడం అందరి మనసులను హత్తుకుంది. చిన్నారి మిహిరాబాయి ఆశ్రమంలోని పిల్లలతో కలిసి బర్త్‌డే కేక్ కట్ చేయగా, ఆ క్షణాలు భావోద్వేగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ సందర్భంగా ఆశ్రమంలోని దివ్యాంగ పిల్లలందరికీ పండ్లు, స్వీట్లు పంపిణీ చేయడంతో పాటు, ఒక పూట పుష్టికరమైన భోజనాన్ని అందజేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడగానే కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరి హృదయం ఆనందంతో





నిండిపోయింది.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ, "అడ్డాల రాఘవేంద్ర--ప్రియాంక దంపతులు తమ ముద్దుల ఏకైక కూతురు మిహిరాబాయి జన్మదినోత్సవాన్ని మా సాయి ఆశ్రమంలో జరుపుకోవడం మాకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉంది. ఈ చిన్నారి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. ఈ కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులందరికీ మా పేరెంట్స్ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని అన్నారు.

అలాగే, ఆశ్రమానికి పెద్దలైన త్రిప్పారపు పురుషోత్తం రావు వారి కీర్తిశేషులు తల్లిదండ్రులు లింగన్న, బుచ్చమ్మల జ్ఞాపకార్థంగా ప్రతి నెలా రూ. 10,000/- రూపాయల ఆర్థిక సహకారాన్ని అందిస్తూ ఆశ్రమ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలిపారు. ఈ సహాయం దివ్యాంగ పిల్లల సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతోందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల సిబ్బంది, దివ్యాంగ పిల్లలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చారు. చిన్నారి జన్మదినం ఒక సేవా కార్యక్రమంగా మారి, సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

# ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ లో రామగుండం విద్యార్థుల ప్రతిభ

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 09:**

వరంగల్ జిల్లా నర్సంపేట లోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 20-26 టోర్నమెంట్ లో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బొంబాయి, గోవా, మహారాష్ట్ర ఇంకా అనేక రాష్ట్రాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా రామగుండంకు చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కాటాస్, కుమితి విభాగాలలో బంగారు, వెండి పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో ఈ.సాయి కీర్తన బంగారు పతకం, కీర్తి మహజి బంగారు పతకం, ఎం.కార్తికేయన్ బంగారు పతకం, ఎం.ముక్తి శ్రీ వెండి పతకం, స్నేహ సుల్తానా వెండి పతక, ఆశ్రిత వెండి పతకం, హేమలత మహజి వెండి పతకం, శ్రీ రాజ్ వెండి పతకం, బి.సహస్ర బంగారు పతకం, ఎండి సుహాన్ వెండి పతక, టి.సాత్విక్ వెండి పతకం, బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో ఎం.ముక్తిశ్రీ బంగారు పతకం, ఎం.కార్తికేయన్ బంగారు పతకం,



హేమలత మహజి, బంగారు పతకం, శ్రీరాజ్ బంగారు పతకం, ఆశ్రిత బంగారు పతకం, సునేహ వెండి పతకం, బి.సహస్ర వెండి పతకం, కీర్తి మహజి వెండి పతకం, టి.సాత్విక్ బంగారు పతకం సాధించారు. కలర్ బెల్ట్ కటాస్ విభాగంలో కార్తిక వెండి పతకం, మోహిత్ బంగారు పతకం, ప్రభవ్ వెండి పతకం, ఈ.శివ బంగారు పతకం, అనన్య బంగారు పతకం, తన్వి శ్రీ. బంగారు పతకం, విక్రమ్ ఆదిత్య వెండి పతకం, భువనేష్ బంగారు పతకం, ఎండి రిశాన్ బంగారు పతకం, రిదా బంగారు పతకం, కలర్ బెల్ట్ కుమితి విభాగంలో మోహిత్ బంగారు పతకం, తన్వి శ్రీ బంగారు పతకం, కార్తిక వెండి పతకం, శివ వెండి పతకం, అనన్య వెండి పతకం, విక్రమాదిత్య వెండి పతకం, భువనేష్ వెండి పతకం, ఎండిరిశాన్ వెండి పతకం, రీదా వెండి పతకం సాధించారు. ఈ ఆలిండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం.రమేష్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్పెక్టర్స్ ఎస్.శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, పరమేష్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కె నరేంద్ర సోనీ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్, చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# స్పార్క్ లయన్ కుంగ్ పూ అకాడమీకి ఘన విజయం

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 09:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని త్రినేత్ర ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కుంగ్ పూ--వేదిక కరాటే పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన, స్థానిక అల్-ఇల్మ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి అనేక బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలు కే.ఆర్. కుంగ్ పూ అకాడమీ మాస్టర్ కుందేళ్ల రవి ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన స్పార్క్ లయన్ కుంగ్ పూ అకాడమీ, మాస్టర్ అబ్దుల్ రహమాన్ నైపుణ్యపూరిత శిక్షణ, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వంలో పాల్గొన్న విద్యార్థులు వివిధ విభాగాల్లో అద్భుతంగా పోటీపడి అధిక సంఖ్యలో ప్రథమ స్థానాలు



సాధించారు. ఈ విజయాలు స్పార్క్ లయన్ కుంగ్ పూ అకాడమీకి మరోసారి విజయ కేతనంగా నిలిచాయి. బంగారు పతకాలు మహమ్మద్ తాల్హా ఖాన్, ఎమ్.డి. రహాన్, సయ్యద్ ఫైజాన్, ఎమ్.డి. ఇషాక్ పాషా, ఎమ్.డి. అయాన్, అబ్దుర్ రహమాన్, ఎమ్.డి. లుక్మాన్, ఎమ్.డి. నూరుల్ హసన్, ఎమ్.డి. ఆదిల్ హుస్సేన్, ఎస్.కే. తన్వీర్, ఎమ్.డి. వాయిజ్, ఆయిషా తబస్సుమ్, అలీషా, జిక్రా తబారక్, మహీన్, మెహరీన్, హుమ్రా సుమయ్య, అలీయా.

ఈ సందర్భంగా వీరూ స్థానిక అల్-ఇల్మ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులైన విజేతలను

స్కూల్ కరస్పాండెంట్ షకీర్ మౌలానా, ఇన్‌చార్జ్ చంద్ పాషా, ప్రిన్సిపాల్ మొహమ్మద్ వాహిదొద్దిన్ హర్షాతిరేకాలతో అభినందించారు. అలాగే స్పార్క్ లయన్ కుంగ్ పూ అకాడమీ మాస్టర్ అబ్దుల్ రహమాన్ శిక్షణ విద్యార్థుల విజయాలకు ప్రధాన కారణమని వారు ప్రశంసించారు.

# అభివృద్ధికి పట్టం కట్టండి

**– ఒకసారి అవకాశం ఇవ్వండి**
**– 30 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పుల్లూరి శారద**



**భారతీయ వెలుగు హుజురాబాద్:** ఈ మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన తనను ఆశీర్వదించి సేవ చేసే అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ పార్టీ 30 వ వార్డు అభ్యర్థి పుల్లూరి శారద ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం 30 వార్డులో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుస్తూ ఓట్ల అభ్యర్థించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించారు. తనకు ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగారు. మాయమాటలకు మోసపోయి ఆగం కావద్దని ఏ ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో కానుగంటి శ్రీనివాస్, సతీష్, పుల్లూరు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు ఒక ప్రశ్నించే గొంతుక కావాలి: ధనపురి సాగర్




**భారతీయ వెలుగు ఫిబ్రవరి 9**

హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ రోజు నుండి ఇప్పటివరకు ప్రతిరోజు సంస్థ సభ్యులు ప్రతి డివిజన్లో తిరుగుతూ నేను తప్పక ఓటు వేస్తాను మీరు కూడా ఓటు వేయండి కానీ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్ ను అంటించి ఓటు విలువను తెలియజేస్తూ, భారత రాజ్యాంగం మనకు కల్పించినటువంటి ఓటు హక్కును మనం తప్పకుండా వినియోగించుకొని నీతి నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యన్ని పరిరక్షించాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగిందని,అలాగే సంస్థ వ్యవస్థాపకులు , సభ్యుల ఇంటికి ఒక బ్యానర్ను కట్టి ఈ విధంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుంది అని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు.

# పోలింగ్ రోజు పబ్లిక్ హాలిడే

**– ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కార్పొరేషన్లు, సంస్థల ఉద్యోగులు, సిబ్బంది ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ రోజున ఈ నెల 11వ తేదీన సెలవు వర్తిస్తుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ

**భారతీయ వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), ఫిబ్రవరి 9:**



రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి ఫిబ్రవరి 13న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాలు పంచుకునే సిబ్బందికి సోమవారం ఎన్టిపిసి టౌన్ షిప్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు గా 72 మంది, కౌంటింగ్ అసిస్టెంట్ లుగా 144 మందిని నియమించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు, ఎసిపి శ్రీహరి, టిపిఎస్ నవీన్, శిక్షకులు కేడశీ శ్రీనివాస్, జక్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

**– మూగబోయిన మైకులు**
**– ఇంటింటి ప్రచారం చేయనున్న అభ్యర్థులు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రంతో అధికారికంగా ముగిసింది. చివరి రోజు అభ్యర్థులు తమ తమ వార్డుల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. ప్రచారంలో అభివృద్ధి హామీలు, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రధానంగా దృష్టి సారించారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా సాయంత్రం తర్వాత ప్రచార కార్యక్రమాలు నిలిపివేయగా, పట్టణంలో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. ఓటర్లు తమ ఓటు హక్కును ఈనెల 11న బుధవారం వినియోగించేందుకు సిద్ధమవుతున్నారు.

# 14వ వార్డులో బీఆర్ఎస్ దూకుడు

**- అభివృద్ధే అజెండాగా రంగంలోకి కేసబోయిన స్వామి**
**- మాటలతోనే కాదు... రాజకీయ పోరాటంతోనూ ఓటర్లను కదిలిస్తున్న అభ్యర్థి**



**హుజురాబాద్:**
మున్సిపల్ ఎన్నికల వేళ 14వ వార్డు రాజకీయంగా హీట్ పెంచుకుంటోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసబోయిన స్వామి ప్రచారంలో చూపిస్తున్న రాజకీయ దూకుడు ప్రత్యర్థి శిబిరాల్లో కలవరం రేపుతోంది. ఇంటింటి ప్రచారం నుంచి వీధి సమావేశాల వరకూ ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, అభివృద్ధిపై గట్టి స్వరం, గత పాలనపై పరోక్ష విమర్శలు ఓటర్లలో చర్చకు దారి తీస్తున్నాయి.
ప్రచార వేదికలపై కేసబోయిన స్వామి మాట్లాడే తీరులో స్పష్టమైన రాజకీయ పోరాటం కనిపిస్తోంది. "వార్డును ఎవరు పట్టించుకున్నారు? ఎవరు పట్టించుకోలేదు? ప్రజలే గుర్తించాలి" అంటూ ఆయన వేసే ప్రశ్నలు జనాన్ని ఆలోచింపజేస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రస్తావిస్తూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడం ప్రచారంలో ప్రధానంగా మారింది.
"ఓటు అడగడానికి మాత్రమే వచ్చే నాయకుడు కాదు... గెలిచాక కూడా మీ మధ్యే ఉండే కౌన్సిలర్ కావాలి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా బలమైన సందేశాన్ని ఇస్తున్నాయి. ప్రత్యర్థుల పేర్లు చెప్పకుండా, "ఫ్లెక్సీలతో కాదు... పనులతో గుర్తింపు తెచ్చుకున్న నాయకత్వం కావాలి" అంటూ చేసిన వ్యాఖ్యలు వార్డులో చర్చనీయాంశంగా మారాయి.
బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, అదే అభివృద్ధి మున్సిపల్ స్థాయిలోనూ కొనసాగాలంటే పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందేనని ఆయన స్పష్టంగా చెబుతున్నారు. "రాష్ట్ర అభివృద్ధికి బలం బీఆర్ఎస్... వార్డు అభివృద్ధికి అదే బలం కావాలి" అన్న నినాదంతో ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. వీధి సమావేశాల్లో కేసబోయిన స్వామి మాటలు మరింత రాజకీయ పదునుతో వినిపిస్తున్నాయి. "ఐదేళ్లు కనిపించని నాయకత్వం మళ్లీ ఇప్పుడు ఎందుకు గుర్తొస్తోంది?" అంటూ ప్రశ్నించడం, "వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ ఎవరో ఈసారి తేల్చాలి" అంటూ పిలుపునివ్వడం ఓటర్ల నుంచి చప్పట్లు పొందుతోంది. ఈ వ్యాఖ్యలు ప్రత్యర్థులపై నేరుగా కాకపోయినా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి. మహిళలు, యువత, వృద్ధుల వద్దకు వెళ్లినప్పుడు కూడా ఆయన రాజకీయ సందేశాన్ని స్పష్టంగా ఉంచుతున్నారు. మహిళలతో "భద్రత, పారిశుధ్యం రాజకీయ హామీలు కాదు... మౌలిక హక్కులు" అంటూ మాట్లాడుతుండగా, యువతతో "వార్డు అభివృద్ధి లేకుంటే ఉపాధి అవకాశాలు రావు" అన్న అంశాన్ని బలంగా వినిపిస్తున్నారు. వృద్ధులతో "మీ సమస్యలు పట్టించుకునే నాయకత్వం ఉండాలి" అంటూ భావోద్వేగంగా మాట్లాడుతున్నారు. కేసబోయిన స్వామి ప్రచారం రోజురోజుకీ దూకుడు పెంచుకుంటుండటంతో ప్రత్యర్థి వర్గాలు డిఫెన్స్‌లోకి వెళ్లినట్టు కనిపిస్తోంది. సాధారణంగా వార్డు ఎన్నికల్లో మౌన ప్రచారమే ఎక్కువగా కనిపించినా, ఈసారి మాత్రం రాజకీయ వాగ్దాటితో కూడిన ప్రచారం సాగుతుండటం విశేషంగా మారింది. పార్టీ గుర్తుకన్నా అభ్యర్థి రాజకీయ స్పష్టతే కీలకమవుతోందన్న అభిప్రాయం ఓటర్లలో వినిపిస్తోంది. రాత్రి ప్రచారాల్లోనూ ఆయన రాజకీయ పదును తగ్గించడం లేదు. వీధి దీపాల కింద నిలబడి, సమస్యలను చూపిస్తూ "ఇవన్నీ చూస్తూ కూడా ఎవరు మౌనంగా ఉన్నారో ప్రజలే ఆలోచించాలి" అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రచారానికి మరింత బలం చేకూరుస్తున్నాయి. మాటలకే పరిమితం కాకుండా, సమస్యలపై నిలదీసే నాయకుడిగా ఆయన ఇమేజ్ బలపడుతోంది. మొత్తానికి 14వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కేసబోయిన స్వామి ప్రచారం రాజకీయంగా మరింత వేడెక్కుతోంది. అభివృద్ధి అజెండా, పరోక్ష విమర్శలు, పోరాట స్వరం---ఈ మూడింటితో ఆయన ఓటర్లను కదిలిస్తున్నారు. ఈ రాజకీయ దూకుడు చివరకు బ్యాలెట్ బాక్స్ వద్ద ఎంత ప్రభావం చూపుతుందన్నది పోలింగ్ రోజున తేలనుంది. అయితే ప్రస్తుతం మాత్రం 14వ వార్డు ఎన్నికల్లో కేసబోయిన స్వామి పేరు గట్టిగానే వినిపిస్తోంది.

# ప్రజా సమస్యలు పరిష్కరించే సిపిఎం అభ్యర్థిని గెలిపించండి



**సిపిఎం జిల్లా కాంటుంట పిబ్రవరి 9**
జమ్మికుంట: ప్రజా సమస్యలు పరిష్కరించే సిపిఎం పార్టీ 22వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వడ్లూరి దివ్య కిషోర్ ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. ఈరోజు జమ్మికుంట 22వ వార్డులో బైక్ ర్యాలీ గ్రీన్ మార్కెట్ రోడ్డు, ఫర్టిలైజర్ లైను, అంబేద్కర్ కాలనీ. కటికే వాడలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి. కాంగ్రెస్ పార్టీలో ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద ప్రజలను విస్మరిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని వార్డు ప్రజలకు పిలుపునిచ్చారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు దార దత్తం చేస్తూ దేశాన్ని అప్పుల ఊబిలో తీసుకొస్తున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి. పట్టణ కార్యదర్శి సతీష్. మండల్ నాయకులు బాసిరా సంపత్ రావు. జక్కుల రమేష్. కన్నం సదానందం వడ్లూరి కిషోర్ .బైరం సమ్మయ్య లతోపాటు 30 మంది కార్యకర్తలు పాల్గొన్నారు

# 45 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం..

**- కబ్జాలు, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతా..**
**- డ్రగ్స్ విక్రేతల సమాచారం పోలీసులకు తెలియజేయండి**
**- పిల్లల జీవితాలను నాశనం చేస్తున్న దుర్మార్గుల సంగతి చూస్తాం..**
**- కరీంనగర్ ప్రజల రక్షణ కవచం నేనవుతా..**
**- ఒక్క ఛాన్స్ ఇవ్వండి... మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి**
**- కేంద్రం నుండి నిధుల వరద పారిస్తా...కరీంనగర్ లో అభివృద్ధిను కొనసాగిస్తా..**
**- కరీంనగర్ తీగలగుట్టపల్లి, చింతకుంట ఎన్నికల ప్రచార సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్**





**కరీంనగర్:**
కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ గా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మొత్తం 66 డివిజన్లకుగాను బీజేపీ 45 స్థానాలను కైవసం చేసుకోవడం తథ్యమన్నారు. మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే...కరీంనగర్ ప్రజల రక్షణ కవచంగా మారి భూకబ్జాదారులు, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార చివరి రోజైన నేడు కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి, చింతకుంటలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని 2వ డివిజన్ అభ్యర్థి కొలగాని శ్రీనివాస్, 3వ డివిజన్ అభ్యర్థి సాధినేని లావణ్య, 14వ డివిజన్ అభ్యర్థి గుంజేటి శివకుమార్, 15వ డివిజన్ అభ్యర్థి సోమిరెడ్డి కరుణలను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సీహెచ్.విఠల్ తోపాటు స్థానిక బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్వోబి పనులకు ఆలస్యంలో మొదటి దోషి కాంగ్రెస్ పార్టీ. గతంలో ఈ ఆర్ వో బి కోసం నేను రూపాయిలు 110 కోట్లు నాలుగేళ్ల కిందట మంజూరు చేయించుకొచ్చానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వాటా ఇవ్వకుండా కిరికిరి పెడితే. .. ఇక వీళ్ళతో నీ లాభం లేదని.. కేంద్రం నుంచి సేతుబంధు పథకం కింద మొత్తం రూపాయలు 154 కోట్లు నేనే మంజూరు చేయించుకొచ్చానన్నారు. దాంతోనే ఈ పనులు జరుగుతున్నాయన్నారు. కానీ ఈ పనులు ఆలస్యంగా అవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం. చేపట్టాల్సిన భూసేకరణను కావాలని ఆలస్యం చేస్తూ మనల్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. కానీ ప్రజలందరికీ తెలుసు బండి సంజయ్ ఎంత కృషి చేశారో అని అన్నారు. అనేకసార్లు కాంట్రాక్టర్ తో పాటు అధికారులను పై ఆగ్రహం వ్యక్తం చేశానని, పలుమార్లు సమీక్షలు పెట్టానన్నారు. ఇక్కడికి వచ్చి పనులను పరిశీలించానన్నారు. ఈ ఎన్నికలు అయిపోగానే వీలైనంత తొందరగా ఈ ఆర్ వో బి సమస్యను తీర్చి మీ బాధల్ని పూర్తిగా తొలగించే బాధ్యత నాది. ఇదే కాదు ఈ తీగల గుట్టపల్లి చౌరస్తా నుంచి ప్రతిమ ఆస్పత్రి వరకు ఈ రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ ని రూపాయలు 29 కోట్లతో సుందరంగా ఆధునికరించానన్నారు. అంతే కదా ఈ తీగలు గుట్టపల్లి చౌరస్తా నుంచి.. పాత గ్రామపంచాయతీ స్కూల్ మీదుగా ఎస్ఆర్ఆర్ కళాశాల వరకు వెళ్లే రోడ్డును విస్తరించి కొత్త రోడ్డును వేయించానన్నారు. 3వ డివిజన్ లో అమృత 2.0 తాగునీటి పైప్లైన్ల నిర్మాణము పనులు రూపాయలు 132 కోట్లతో కరీంనగర్ కార్పొరేషన్కు నేను తెచ్చిన నిధులతో ఈ పనులు జరుగుతున్నాయి. విద్యారణ్యపురిలోని ప్రతిరోడ్డును స్మార్ట్ సిటీలో నేనే వేయించాను. స్మార్ట్ సిటీలో లైటింగ్ పెట్టించి రాత్రివేళలో ఏ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాను.
అంబేద్కర్ చౌరస్తా చింతకుంట కెనాల్ వద్ద...
ప్రస్తుతం అమృత్ 2.0 కింద వచ్చిన రూపాయల నోటు 32 కోట్లతో ఎక్కువ శాతం పనులు ఈ చింతకుంట పరిధిలోని చేయిస్తున్నాము. త్వరలోనే ఇక్కడ తాగునీటి సమస్య తీరుతుంది ప్రతినిత్యం తవునీరు ఇబ్బంది లేకుండా అందుతుందన్నారు. రాంనగర్ నుంచి చింతకుంట వరకు రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ సిస్టం పెట్టించాం. ముఖ్యంగా పద్మనగర్ అభివృద్ధి దేశంలో కేంద్ర ప్రభుత్వం నిధుల భాగస్వామ్యం పూర్తిగా ఉంది. గ్రామపంచాయతీ సమయంలో అక్కడ ఉన్న పద్మశాలీలు ఇతరుల కులస్తులకు ఇబ్బందిగా వద్దని ప్రతి రోడ్డును సీసీ రోడ్డు వేశాం. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచాం. పద్మా నగర్ లో అమృత్ నిధులతో పార్కు కట్టించాం అది మధ్యలో ఆగిపోయింది దానికి కారణం బీఆర్ఎస్ నాయకులే కాంట్రాక్టులు చేపట్టడం వల్ల అది మధ్యలో ఆగిపోయింది. కరీంనగర్ లో బిజెపి మేయర్ గెలవగానే మొదట అపార్క్ పనులు పూర్తి చేయిస్తాం. పద్మా నగర్ లో తాగునీటి సరఫరా ఈ రోజు మెరుగవడానికి కారణం అమృత్‌నిధులే..! కరీంనగర్ కు రూ.50 కోట్ల నిధులను తాజాగా కేంద్రం విడుదల చేస్తే 14, 15 డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ.7 కోట్లు కేటాయించింది.

కరీంనగర్ ఎన్నికల్లో కరీంనగర్ లో బీజేపి గెలుపు పక్కా. 66 డివిజన్లలో 45 స్థానాల్లో బీజేపీ గెలవబోతోంది. ప్రజలంతా ఇప్పటికే డిసైడ్ అయ్యారు. ఈ సారి వార్ వన్ సైడే... కుట్రలు.. పైసల పార్టీ.. కాంగ్రెస్. భూ దందాలు .. బద్నాం పార్టీ బీఆర్ఎస్. మోసాల, మాయల, మత ఉన్మాద పార్టీ ఎం ఐ ఎం.....మీకు అండగా ఉండి అభివృద్ధి చేసే పార్టీ బీజేపీ. కరీంనగర్ లో ఎలాగూ గెలవమనీ .. పైసల సంచులు దిగినయట.. తీసుకోండి.. ఎంత ఇచ్చినా.. అదంతా మన వద్ద దోచుకున్న సొమ్ము. ఇన్నాళ్లు దాచుకుని ఇప్పుడు ఇస్తున్నారు. వాళ్లు మనీ ని నమ్ముకున్నారు. మేము మిమ్మల్ని నమ్ముకున్నాం. దయచేసి మీ ఓటు ను అమ్ము కోకండి.. మీరు ఆగం కాకండి. కరీంనగర్ నీ ఆగం చేయకండి. ఆలోచించక పోతే అయిదేళ్లు ఆగమైతం.. బీజేపి కి ఓటు వేయకుంటే అన్ని రకాలుగా నష్టపోతామన్నారు.

# 36వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి మంతెన పుష్పలీలను గెలిపించాలి







**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 09:**
సామాన్య కుటుంబ నేపథ్యం గల మంతెన పుష్ప లీలాను స్వసంత్రం అభ్యర్థి పార్టీ 36వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించాలని కోటగిరి పాపయ్య కోరారు. సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని డివిజన్ ప్రజల్ని కోరారు. మంతెన పుష్పలీలాను ఇండిపెండెంట్ పార్టీ 36వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించాలని అయన ఓటర్లను అభ్యర్థించారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. 36వ డివిజన్ గాంధీనగర్ జై భీమ్ నగర్ లో డివిజన్ ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం డివిజన్ లో భారీ ర్యాలీ చేపడుతూ సింహం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా, ప్రజల కష్టసుఖాలను చూసిన వారిగా మీ డివిజన్ సమస్యలు తెలిసిన మంతెన పుష్ప లీలాలను ప్రజలు గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఐదు సంవత్సరాలుగా మీ వెన్నంటేనే ఉండి సమస్యలు సేవ చేస్తానని, స్ట్రీట్ లైట్స్, రోడ్డు, డ్రైనేజీ, రోడ్లు వేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంకటి లక్ష్మణ్, కోటగిరి పాపయ్య, నిరువట్ల రాములు మైస మొగిలి, పల్లె చిన్నరాజా, కొంకటి వెంకటేష్, కోటగిరి కృష్ణ, కాసిపేట రఘునాథ్, రాళ్లపల్లి శ్రీకాంత్, తాళ్లపల్లి యశ్వంత్, సాయి, ధీరజ, బద్రి పిట్టల రమేష్, ఎక్కిరాల రమేష్, కుమార్ బాబు, తాళ్లపల్లి శ్రీకాంత్, మహిళలు భద్రమ్మ, కాంతమ్మ, మల్లేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకుఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపిన

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు. సోమవారం నాడు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య ఆధ్వర్యంలో 6 నుంచి 10వ తరగతిచదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు సుమారు 400 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులుసాంబయ్య తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడాక్టర్ సంగీత మెడికల్ ఆఫీసర్ తూప్రాన్ లో సహాయకులు జీ. వీర్ కుమార్ గారలు పాల్గొని విద్యార్థినివిద్యార్థులకు కంటి పరీక్షలు చేయడం జరిగిందని సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులకు దృష్టిలోపాలున్న వారిగా గుర్తించి వీరికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తామని వారు తెలియజేశారుఆరోగ్యశీ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు స్నానం చేయడం, భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని, మనం నివసించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచికోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, నర్సింహా రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు

జిల్లాలో సాగునీటి కోసం రైతన్నలు రోడ్డెక్కారు. కొణిజర్ల మండలం గుబ్బగుర్తి వద్ద రహదారిపై రాస్తారోకోకు దిగారు. సాగు నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని.. వెంటనే సాగునీటిని అందించిన పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ నుంచి అధికారులు నీళ్లు విడుదల చేయకపోవడంతో తమ మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని ఈ సందర్భంగా రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక నాయకులను కలిసినా పట్టించుకోవడం లేదన్నారు. దీనికి నిరసనగానే ఏస్కూరు ? పల్లిపాడు రహదారిపై రైతన్నలు ఆందోళనకు దిగారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

# అక్రిడిటేషన్ కోసం దరఖాస్తులు ఆహ్వానం..

**భారతీయ వెలుగు సిద్దిపేట,ఫిబ్రవరి9**
: 2026-28 కి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్ లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ హైమావతి తెలిపారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను డీపీఆర్వో ఆఫీస్ లో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ ద్వారా ఈనెల 9 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# మెదక్ జిల్లాశివంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో ఆంధ్ర రాములు భార్య విజయమ్మ మరణించిన విషయం తెలిసిన వెంటనే అంత్యక్రియలకు సహాయం చేసిన

**- కొంతాలపల్లిచింతల వెంకట్రాంరెడ్డి గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ మమత నరసింహ యాదవ్**



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 8**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం లోని శివంపేట మండలం లో గుండ్లపల్లి గ్రామంలో అతి నిరుపేద అయినటువంటి ఆంధ్ర రాములు భార్య విజయమ్మ మరణించిన విషయం తెలుసుకున్నఆపద్బాంధవులు5000రూపాయలనుచింతల వెంకట రామ్ రెడ్డి 5000 పెంజర్ల ముత్యాలు కొడుకులునర్సింహ యాదవ్ మహేష్ యాదవ్ 2000 ఉప సర్పంచ్మస్కూరీసత్యనారాణ 2000 ఉప్పునూతల దత్తు గౌడ్ఉప్పునూతలసత్యనారాయణ గౌడ్. బజారి మల్లారెడ్డి ఎండి షఫీ ఉద్దీన్ ప్రసాద్ గౌడ్ బోల శేఖర్ తలారి మల్లేష్ అల్లుడు రత్నాపూర్ సర్పంచ్ ఆంజనేయులు తాటి ప్రవీణ్ కిష్టయ్య మస్కూర్ కుమార్ బోల మహేష్ అందరూ కలిసి సుమారుగా 20000 రూపాయలు ఇవ్వడం జరిగింద వారు తెలిపారు కార్యక్రమంలోగుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్ ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ ముదిరాజ్ ఉప్పునూతల దత్తు గౌడ్ ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్ బోల సదానందం మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య బజారి శ్రీనివాస్ రెడ్డి ఎలికంటి వినోద్ ముదిరాజ్ బోలా మహేష్ మస్కూరి కుమార్ బోల శివరాజ్ మస్కూరి స్వామి బోల శంకర్ ఎలుకంటి రమేష్ బోల సత్తయ్య బోలా రాజ మస్కూరి కృష్ణ మస్కూరి అంజయ్య మంద కిష్టయ్యలు పాల్గొన్నారు

# అభివృద్ధి, ఆధ్యాత్మికం, ఆదర్శం

–అంశాలే ప్రధానంగా ప్రచారం నిర్వహించిన కేంద్ర మంత్రి బండి సంజయ్.

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 9**

అన్నీ తానై అభ్యర్థుల గెలుపు బాధ్యతలను భుజాన వేసుకుని చెమటోడ్చిన బండి సంజయ్.

అసెంబ్లీ, ఎంపీ ఎన్నికలకు మించి రాత్రింబవళ్లు కార్యకర్తలే గెలుపే లక్ష్యంగా పనిచేసిన కేంద్ర మంత్రి

శభాష్.సంజయన్న.అంటూ వేనోళ్ల పొగుడుతున్న కార్యకర్తలు.

బండి సంజయ్ కష్టపడుతున్న తీరును చూసి ప్రశంసల జల్లు కురిపిస్తున్న కరీంనగర్ ప్రజలు.

ఈసారి మా ఓటు. బీజేపీకే అంటూ బహిరంగంగానే చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న వైనం.

మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది. ప్రధాన రాజకీయ పార్టీల ప్రచార సరళి, ఎన్నికల ఎజెండా, అభ్యర్థుల గెలుపు కోసం వేసే ఎత్తుగడలు వంటి అంశాలను పరిశీలిస్తే....అన్నింట్లోనూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అగ్రభాగాన నిలిచారు. ఈ ఎన్నికల్లో బండి సంజయ్ ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తూ వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. మొదటిది అభివృద్ధి నినాదం. రెండోది ఆధ్యాత్మికం కాగా మూడో అంశం ఆదర్శవంతమైన పాలన.

కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలన్నింటిలోనూ భారతీయ జనతా పార్టీ ప్రచారంలోనూ ముందంజలో ఉంది. ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నీ తానై ప్రచారంతోపాటు అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని పనిచేశారు.



ఒకవైపు ప్రచారం.మరోవైపు పార్టీ కార్యక్రమాలు.ఇంకోవైపు పోల్ మేనేజ్ మెంట్ సహా అన్నీ పనులు ఒంటి చేత్తో నిర్వర్తిస్తూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పెద్దగా కష్టం లేకుండా చేయడంలోనూ బండి సంజయ్ అగ్రభాగాన నిలిచారు.

ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ ఈసారి విభిన్న రీతిలో ప్రచారం నిర్వహించారు. హిందుత్వ నినాదాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తారని ప్రత్యర్థ పార్టీలు భావించారు. అందుకు భిన్నంగా పూర్తిగా అభివృద్ధి నినాదంతోనే ప్రజల్లోకి వెళ్లారు. కరీంనగర్ కార్పొరేషన్ సహా జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు కేంద్రాన్ని ఒప్పించి మెప్పించి తాను తెచ్చిన నిధులతో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి మీటింగ్ లోనూ వివరిస్తూ బండి సంజయ్ మాటలకే పరిమితం కాలేదు. చేతల్లో చూపుతున్న అభివృద్ధి కాముకుడు అనే భావనను ప్రజలకు కలిగించడంలో సక్సెస్ అయ్యారు.

ఇకో రెండో విషయాన్ని బండి సంజయ్ లో స్వతహాగా దైవ భక్తి, అధ్యాత్మిక చింతన ఎక్కువ. ప్రజల్లో అధ్యాత్మిక చింతన పెంపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల ప్రచారంలో ప్రతి కాలనీ, డివిజన్ లో ఎక్కడ ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదో వాటిని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. అదే సమయంలో ప్రజలు ఎక్కడ ఆలయం కావాలని కోరితే అక్కడ నూతన



ఆలయాలను నిర్మిస్తానని కూడా హామీ ఇవ్వడం గమనార్హం. ఇక మూడో విషయానికొస్తే కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ తోపాటు ఆయా మున్సిపాలిటీల్లో ఛైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే అవినీతి, కబ్జాదారుల అంతు చూస్తానని, కరీంనగర్ ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తానని చెబుతూ వచ్చారు. అవినీతికి, భూకబ్జాలకు తావు లేకుండా కరీంనగర్ ను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన పాలన అందించే బాధ్యత తీసుకుంటానంటూ భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.

మొత్తంగా బండి సంజయ్ ఎంచుకున్న ఈ మూడు అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. సంజయ్ ఎక్కడ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించినా తండోపతండాలుగా తరలివచ్చారు. మండు టెండలోనూ ఓపికగా సంజయ్ ప్రసంగాలను ఆసక్తితో వింటూ చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం. మరోవైపు సంజయ్ ప్రచార సరళి, ఎన్నికల ఎత్తుగడ దెబ్బకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయాయి. అటు ప్రచార సరళిలో, ఇటు ఎన్నికల ఎత్తుగడలో పూర్తిగా వెనుకబడిపోయారు. ప్రధాన పార్టీల ముఖ్య నేతలు సైతం ఏం చేయాలో తెలియక నిశ్చేష్టులైపోవడం గమనార్హం.

ఇక అభ్యర్థుల విషయానికొస్తే ,వర్గ పోరుతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయాలు పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఏర్పడింది. ముఖ్య నేతలంతా తమ అనుచరుల గెలుపుకే పరిమితమవుతూ ఇతర డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులనూ పట్టించుకున్న దాఖలాల్లేవు. అధికారంలో ఉన్నంత కలం పార్టీ ఫిరాయింపులకు పెద్ద పీట వేసిన బీఆర్ఎస్ పార్టీకి ఇప్పుడు ఫిరాయింపులే తలనొప్పులుగా నిలిచాయి. మున్సిపల్ ఎన్నికలకు ముందే ఆ పార్టీ నుండి పలువురు మాజీ కార్పొరేటర్లు బీజేపీలో చేరారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చాలా ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ వెళుతూ... తమకు ఓటేయాలని, గెలిచిన తరువాత తాము కూడా బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరుతామంటూ ఓటర్లకు చెబుతూ ఓట్లను అభ్యర్థించడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఇక బీజేపీ విషయానికొస్తే... అభ్యర్థుల గెలుపు బాధ్యతలను పూర్తిగా తన భుజాన వేసుకుని ఎన్నికలను ఒంటి చేత్తో నడిపించారు. పార్టీ కండువాలు, టోపీలు, కరపత్రాలుసహా ప్రచార సామాగ్రి మొత్తాన్ని తానే అభ్యర్థులకు పంపించారు. పార్టీ కార్యక్రమాలకు అయ్యే ఖర్చునంతా తానే భరించారు. బీజేపీ పక్షాన పోటీ చేసిన అభ్యర్థుల్లో 90 శాతం మంది పేద, మధ్య తరగతి వారే. రాష్టంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, పదవుల్లో కూడా లేకపోవడంతో వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంది. కుటుంబ నిర్వహణే కష్టంగా ఉన్న అభ్యర్థులు కుటుంబాలు చాలా ఉన్నాయి. అలాంటి వారందరికీ ఎన్నికలకు అవసరమైన ఆర్థిక సాయాన్ని కూడా స్వయంగా బండి సంజయ్ అందించారు. కొంత మంది అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు అవసరమైన డిపాజిట్ సొమ్మును కూడా బండి సంజయ్ పంపించడం గమనార్హం.

ఎన్నికల ప్రచార వ్యవధి తక్కువగా ఉండటంతో పొద్దున్నే 6 గంటలు మొదలు రాత్రి 10 గంటలదాకా వారి గెలుపు కోసం కాలికి బలిపం కట్టుకుని గల్లీ గల్లీలోనూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచార సమయం ముగిసిన తరువాత సైతం పోల్ మేనేజ్ మెంట్, మరుసటి రోజు పార్టీ కార్యమాల నిర్వహణపై కసరత్తు చేస్తూ ప్రతి గడప గడపకూ బీజేపీని తీసుకెళ్లడంతోపాటు ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో బీజేపీ గెలుపు తథ్యం అనే వాతావరణం కల్పించడంలోనూ బండి సంజయ్ వందకు వంద శాతం సక్సెస్ అయ్యారని రాజకీయ విశ్లేషకులు, జర్నలిస్టు వర్గాలు చెప్పడం గమనార్హం.

ఏ విధమైన బ్యాక్ గ్రౌండ్ లేని, రాజకీయ అనుభవం లేని, పార్టీ జెండా పట్టకుని పనిచేసిన కార్యకర్తలను పార్టీ అభ్యర్థులుగా బరిలో వారి గెలుపు కోసం బండి సంజయ్ పడుతున్న తపన, చెమటోడుస్తున్న తీరును చూసి కరీంనగర్ ప్రజలంతా "రాజకీయ నాయకులు సాధారణంగా తాము ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే సమయంలో మాత్రమే కార్యకర్తలను వాడుకుని ఎన్నికలయ్యాక పట్టించుకోరు. బండి సంజయ్ మాత్రం తన గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలందరినీ గుర్తు పెట్టుకుని వారికి ఒకవైపు ఆర్థిక సహకారం చేస్తూనే, మరోవైపు ఆ కార్యకర్తలను సర్పంచ్, కౌన్సలర్, కార్పొరేటర్ టిక్కెట్లు ఇవ్వడమే కాకుండా వారి గెలుపు బాధ్యతను సైతం తన భుజానా వేసుకుని రాత్రింబవళ్లు కష్టపడుతున్న తీరు అద్భుతం. కార్యకర్తలపట్ల ఇంతటి ప్రేమ, బాధ్యత కలిగిన లీడర్ ను మేము ఇంతకు ముందెన్నడూ చూడలేదు... ఇక భవిష్యత్తులోనూ చూస్తామనే నమ్మకం లేదు... శభాష్ సంజయ్"అంటూ వేనోళ్ల చర్చించుకోవడం గమనార్హం.

## సర్ ప్రక్రియను అడ్డుకోవద్దు
## బెగాల్ సర్ ప్రక్రియపై సుప్రీం ఆదేశం

బెంగాల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సోమవారంనాడు కీలక వ్యాఖ్యలు చేసింది. 'సర్' పక్రియకు అడ్డంకులు కల్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టం చేసింది. ఏదైనా బెటర్‌మెంట్ చేయాల్సిన అవసరం వచ్చినట్లయితే తామే కల్పించుకుంటామని తెలిపింది. పశ్చిమబెంగాల్‌లో 'సర్' పక్రియను ఫిబ్రవరి 14 నుంచి 21వ తేదీ వరకూ మరో వారం పొడిగిస్తున్నట్టు పేర్కొంది. ఏవైనా ఆదేశాలు, స్పష్టత అవసరమైతే మేమే జారీ చేస్తాం. అంతేకానీ సర్ పక్రియను అడ్డుకోవడాన్ని మాత్రం అనుమతించం. అన్ని రాష్టాల్రు దీన్ని అర్థం చేసుకోవాలి' అని సీజేఐ సూర్యకాంత్ స్పష్టం చేశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాలు చేస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తాజా వ్యాఖ్యలు చేసింది. సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఎస్ఐఆర్ పక్రియలో 8,500 మంది ఆఫీసర్లు పాల్గొంటున్నట్టు విచారణ సందర్భంగా సీజేఐ పేర్కొన్నారు. ఈ పని ముందే చేసి ఉంటే తాము ఆమోదించి ఉండేవాళ్లమన్నారు. మైక్రో–అబ్జర్వర్ల స్థానంలో ఉపయోగించుకుంటున్న 8,000 మంది గ్రూప్–బి ఆధికారుల పేర్లు పంపడంలో ఎందుకు జాప్యం జరిగిందని బెంగాల్ ప్రభుత్వాన్ని సీజేఐ ప్రశ్నించారు. ఫిబ్రవరి 4న తాము ఆదేశాలిస్తే ఫిబ్రవరి 7వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకూ ఎందుకు పంపించలేదని మమతాబెనర్జీని ప్రస్తావిస్తూ ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి తన వాదన వినిపిస్తూ, ఎన్నికల కమిషన్ ఎప్పుడూ బి–గ్రూప్ ఆఫీసర్లను అడగలేదని, అలాంటి రిక్వెస్ట్ కూడా ఎప్పుడూ చేయలేదని చెప్పారు. ఓటర్ల స్థానికతను నిరూపించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇవ్వడం లేదని బెంగాల్ ప్రభుత్వ న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దీంతో డాక్యుమెంట్ల వెరిఫికేషన్, ఎన్నికల తుది జాబితా గడువును మరో వారం రోజుల పాటు ఫిబ్రవరి 21 వరకూ పొడిగిస్తున్నట్టు ధర్మాసనం పేర్కొంది.

## జోగిపేటలో తాజా మాజీ ఎమ్మెల్యేల పోటాపోటీ ప్రచారాలు..



–పరువు కోసం ఒకరు..ఉనికి కోసం మరొకరు
–ముగిసిన చివరి రోజు మున్సిపల్ ఎన్నికల ప్రచారాలు
–ఇక నోట్లతో ఓట్లు రాబట్టాలని చేస్తున్న నాయకుల ప్రయత్నాలు
–మందు బాబులకు హుషారు కల్పించేందుకు మద్యం బాటిల్స్, డబ్బుల పంపిణీల పర్వం షురూ

**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం):**

సంగారెడ్డి జిల్లా అందోలు–జోగిపేట మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఈ మున్సిపాలిటీలో తమ తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు పోటాపోటీగా ప్రచారాలు చేపట్టారు. ఈ పురపాలక

















సంఘం 20 వార్డులతో మమేకమై ఉంది. కానీ ప్రస్తుత ఈ ఎన్నికలలో వార్డుల వారీగా రిజర్వేషన్లు తారుమారు కావడంతో ఎన్నో రోజులుగా ఆశలు పెట్టుకున్నా ఆయా రాజకీయ పార్టీల నాయకుల ఆశలు నీరుగారిపోయాయి. అయినప్పటికీ ఆయా రాజకీయ పార్టీల నాయకులు నాదే గెలుపు అంటే నాదే గెలుపు అన్నట్టుగా వార్డులలో పోటీకి నిలబడి ప్రచారాలు కొనసాగించారు. ప్రస్తుతం ఈ అందోలు–జోగిపేట మున్సిపల్ ఎన్నికలు సంగారెడ్డి జిల్లాలోనే రసవత్తరంగా మారాయి. ఏదిఏమైనాప్పటికీ ఓటర్లు ఎవర్ని ఆదరిస్తారో.. ఎవరిని దీవిస్తారో..అసలు ఏ పార్టీకి ఓటు వేస్తారో తెలియని అయోమయ పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఓటర్లను వశపరచుకునేందుకు ప్రధానపార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలో అధినేతల నుంచి కార్యకర్తల వరకు శ్రమిస్తున్నారు. ఏ వార్డులో చూసిన ఆయా పార్టీల అభ్యర్థులో గట్టి పోటీ కనిపిస్తుంది. ఎవరు గెలుస్తారో తెలియని ఉత్కంఠత నెలకొంది. దీంతో అధినేతలు రంగంలోకి దిగి ప్రచారాలు చేయక తప్పలేదు.

కొన్ని వార్డులలో గెలుపు నాదంటే నాదేనని అభ్యర్థులు భీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ ఓటర్ మహాశయులు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే.

## స్పీకర్ తీరుపై విపక్షాల ఆగరహం

**– అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టే యోచన**
**– ఖర్గేతో వివిధ పక్షాల నేతల భేటీలో చర్చ**

పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు సజావుగా సాగకపోవడంతో ఇటు అధికార పక్ష సభ్యులు, అటు విపక్ష సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గందరగోళ పరిస్థితుల మధ్య ఉభయసభల కార్యకలాపాలకు తరచు అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడేందుకు అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే యోచనలో విపక్షాలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు. విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆప్రకారం బడ్జెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13తో ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న తిరిగి ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ జరుగుతాయి. కాగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్పీ) తదితరల పార్టీల ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నట్టు సమాచారం. మరోవైపు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యామంటూ తమపై అసత్య ఆరోపణలు చేయడాన్ని కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఖండించారు. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా తాము నిరసన తెలిపామని, హింసకు దిగాలని తాము అనుకోలేదని, విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం ప్రధానికి లేకపోవడం వల్లే భయపడి సభకు రాలేదని మహిళా ఎంపీలు ఆ లేఖలో పేర్కొన్నారు. లోక్‌సభ స్పీకర్ నిష్పక్షపాతంగా ఉండాలన్నారు.

## సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ గొగోయ్
## పాక్‌తో సంబంధాలు అండగట్టడంపై ఆగ్రహం

**– చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరిక**

అస్సాంలో రాజకీయ వాతావరణం సోమవారంనాడు ఒక్కసారిగా వెడెక్కింది.తన కుటుంబానికి పాకిస్థాన్ ఏజెంట్ అలీ తౌఖీర్ షేక్‌తో సంబంధాలున్నాయంటూ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేసిన ఆరోపణలపై లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. 'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని ఆరోపించారు. తన భార్య, మైనర్ పిల్లలను కూడా ఇందులోకి లాగారని, వారిపై అసంబద్ధమైన, తప్పుడు ఆరోపణలు చేసిన సీఎంపై చట్టపరంగా ముందుకు వెళ్తామని చెప్పారు. గొగోయ్ 2013లో పాకిస్థాన్ వెళ్లడాన్ని హిమంత బిశ్వ శర్మ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తాజాగా ప్రశ్నించారు. వీసా పర్మిషన్ ఉన్న ప్రాంతాలకు, ఆయన పర్యటించిన లొకేషన్లకు మధ్య తేడాలున్నాయని అన్నారు. తక్షశిల అంటూ గొగోయ్ చెప్పిన ప్రదేశం ఇస్లామాబాద్‌లో లేదని, పాకిస్థాన్‌లోని రావల్పిండి జిల్లాలో ఉందని అన్నారు. ఇది అనేక ప్రశ్నలకు తావిస్తోందన్నారు. లాహోర్, కరాచీ, ఇస్లామాబాద్‌లకు మాత్రమే పర్యటనకు వీసా అనుమతిస్తుంటే ఆయన తక్షశిల ఎలా వెళ్లారని నిలదీశారు. నిర్దేశిరచిన ప్రదేశాల్లో మినహా ఇతర చోట్లకు వెళ్లేందుకు పాకిస్థాన్ ఇమిగ్రేషన్ రూల్స్ అనుమతించవన్నారు. రావల్పిండిలో పాకిస్థాన్ ఆర్మీ జనరల్ హెడ్‌క్వార్టర్స్ కూడా ఉందన్నారు. గొగోయ్ వెళ్లడానికి ఎలా అనుమతించారని ప్రశ్నించారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు.

శర్మ ఆరోపణలపై గౌరవ్ గొగోయ్ వెంటనే స్పందించారు. శర్మ కుటుంబంపై భూముల ఆరోపణలున్నాయని, వాటి నుంచి దారి మళ్లించేందుకే తమపై వివాదాలు సృష్టిస్తున్నారని గౌహతిలో మీడియాతో మాట్లాడుతూ గొగోయ్ చెప్పారు. తనకు పాక్‌తో సంబంధాలున్నట్టు రుజువు చేసే ఎలాంటి సమాచారం లేకపోవడంతో 'సిట్' నివేదికను ముఖ్యమంత్రి తొక్కిపెట్టారని తెలిపారు. ఆయన చెప్పినట్టు ఇది జాతీయ భద్రతా అంశమే అయితే ఆరు నెలలుగా ఎందుకు ఖాళీగా కూర్చున్నారని ప్రశ్నించారు. 'సిట్ నివేదికలో ఎలాంటి రుజువులు లేవన్నదే అసలైన నిజం' అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జనసమీకరణ జరుపుతుండటం, ప్రజాదరణ పెరుగుతుండటం చూసి ముఖ్యమంత్రి ప్రెస్‌కాన్ఫరెన్స్ అంటూ తనపై ఆరోపణలు దిగారని తెలిపారు. ముఖ్యమంత్రి కుటుంబానికి 12,000 బిఘాల భూములున్నట్టు తాము వెల్లడించడంతో ఆయన తాజా డ్రామాకు తెరలేపారని అన్నారు. తన భార్య పాకిస్థాన్‌కు వెళ్లడం నిజమేనని, అయితే వృత్తి సంబంధమైన పనిలో భాగంగానే అక్కడికి వెళ్లాల్సి వచ్చిందని గొగోయ్ చెప్పారు. ఆమెతో పాటు తాను 2013లో పది రోజుల పాటు పాక్ వెళ్లానని, ఇందులో రహస్యం కానీ చట్టవ్యతిరేకం కానీ ఏదీ లేదని వివరించారు. విచారణలో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలపై కూడా గొగోయ్ తోసిపుచ్చారు. సిట్ తన పని తాను చేసుకు వెళ్తుందని, సిట్ తన నివేదికను బహిర్గతం చేయాలని తాను మొదటి రోజు నుంచి చెబుతూనే ఉన్నానని అన్నారు. సోషల్ మీడియా వీడియోలతో విషప్రచారం చేస్తున్నారని తప్పుపట్టారు. ముఖ్యమంత్రిపై చట్టపరంగా ముందుకు వెళ్తామని గొగోయ్ స్పష్టం చేశారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
మంగళవారం ఫిబ్రవరి 10, 2026

# పిఆర్ టియూ వ్యవస్థాపకులు సామాల యాదగిరి విగ్రహ ఆవిష్కరణ



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
ప్రోగ్రెసివ్ రికగ్నిషన్ టీచర్స్ యూనియన్ 55 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నారాయణగూడ లోని పిఆర్ టియు భవన్ లో పిఆర్ టియు వ్యవస్థాపకులు సామల యాదగిరి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే సామల యాదగిరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పిఆర్ టియు సంఘం ఏర్పడిన నుండి ఉపాధ్యాయుల సమస్యల్ని తనదైన శైలిలో పరిష్కరిస్తున్న సంఘం తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సంఘం పిఆర్ టియు సంఘం అని అన్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి, పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్, మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండారి గాయత్రి దేవి ని గెలిపించండి.. అభివృద్ధిని చూడండి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ లోని 9వ డివిజన్ నుంచి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బండారి గాయత్రి దేవి ని గెలిపించండి, ఆ తర్వాత డివిజన్ అభివృద్ధి చూడండి అని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కే. గీత మూర్తి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం 9వ డివిజన్ లో గాయత్రి దేవి కి మద్దతుగా గీత మూర్తి బీజేపీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. గాయత్రి దేవి ని కార్పొరేటర్ గా గెలిపిస్తే అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానన్నారు. అనంతరం గాయత్రి దేవి డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు.

# శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం

» మహా శివరాత్రి సందర్భంగా కాచిగూడ డివిజన్, నెహ్రూనగర్ లోని శ్రీ ఉమా



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
మహేశ్వర దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు డి.శ్యాంసుందర్, ఎం. కృష్ణంరాజు, వేణుగోపాల్, సత్యనారాయణ తదితరులు తెలిపారు. సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గత పదిహేను రోజుల నుంచి ఆలయానికి రంగులను వేయించడం జరుగుతోందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని వారు కోరారు. ఆలయంలో జరుగుతున్న పనులను ఈ సందర్భంగా వారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాలేరు రామకృష్ణ, కె.శ్రీనివాస్, భరత్రాజ్, రమేష్, శ్యామ్ సుందర్, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి, ఆర్.శ్రీధర్, బి.గణేష్, బి.రమేష్ కుమార్, సంతోష్, వికాస్, ఉప, రోజారాణి, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీం కీలక వ్యాఖ్యలు

సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని ఆందోళన
ఆర్‌బిఐ, బ్యాంకులు, టెలి కమ్యూనికేషన్‌లు ఉమ్మడి కార్యాచరణ చేయాలి

**భారతీయ వెలుగు న్యూఢిల్లీ,ఫిబ్రవరి9**
దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెరిగిపోవడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాలపై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

# మున్సిపల్ ఎన్నికలే బీసీల రాజకీయ శక్తి ప్రతిబింబించేలా ఉండాలి..

» "బీసీల ఓటు బీసీలకే" నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా రగిలిద్దాం
» జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
రాష్ట్రంలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు బీసీల రాజకీయ ఐక్యతను, శక్తిని చాటి చెప్పే చారిత్రక అవకాశమని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థులు రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో పోటీ చేసి, బీసీల ఓట్లు బీసీలకే వేసుకుని తమ పవర్‌ను స్పష్టంగా చూపించాలని ఆయన పిలుపునిచ్చారు.
సోమవారం జాతీయ బీసీ దళ్ కార్యాలయంలో, కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా దోపిడీకి గురవుతున్నారు. ఈ పరిస్థితి నుంచి విముక్తి కావాలంటే రాజకీయంగా విజయ డంక మోగించాల్సిందే. మున్సిపల్ ఎన్నికలే ఆ ఆరంభానికి వేదిక కావాలి" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీ లు, మూడు కార్పొరేషన్లలో జరుగుతున్న ఎన్నికలను బీసీల రాజకీయ ఐక్యతకు ప్రతీకగా మార్చుకోవాలని ఆయన కోరారు. బీసీల ఓటు బీసీలకే" అనే నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపిస్తూ, బీసీలు ఐక్యంగా పోరాడగలరని, ఐక్యంగా ఉన్నారని దేశానికి బలమైన సంకేతాన్ని పంపాల్సిన సమయం ఇదేనని అన్నారు.
మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని బీసీ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.
బీసీ ఓటర్లు ఐక్యంగా ముందుకు వచ్చి, తమ ఓటు శక్తిని రాజకీయ అధికారం సాధించే దిశగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కావని, రాజ్యాధికార సాధనకు దారితీసే రాజకీయ ఉద్యమానికి తొలి అడుగు కావాలని, బీసీల ఆత్మగౌరవం, స్వాభిమానం ప్రతిబింబించేలా తీర్పు రావాలని కుమారస్వామి ఆకాంక్ష వ్యక్తం చేశారు. బీసీలు ఐక్యమైతే అధికారాన్ని సాధించగలరని నిరూపించే చారిత్రక ఘట్టంగా ఈ మున్సిపల్ ఎన్నికలు నిలవాలి అని ఆయన పిలుపునిచ్చారు.

# 16న కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 16వ తేదీన సోమవారం మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లపై సోమవారం శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ సత్యనారాయణ, మాజీ జడ్పిటీసీ అంబటి వీరభద్రం, ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లికార్జున్, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, కురవి ఎంపిడిఓ వీరబాబు, కురవి గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయలక్ష్మీ, తదితర అధికారులను, ప్రజా ప్రతినిధులను, కలిసి చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 4వేల మందికి పైగా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు మహబూబాబాద్ జిల్లా కురవి లోని కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు, సేవా సమితి ఉపాధ్యక్షులు కాసుల మల్లికార్జున్, మార్గం విజయ్ పటేల్, మించు ఆనంద్ రావు, నర్రా సాయికిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సేవకుడిగా వచ్చాను.. అభివృద్ధియే నా లక్ష్యం

▪ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
▪ 1వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా.. సోమవారం స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీలోని 1వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో దయాకర్ మాట్లాడుతూ.. ప్రజల శ్రేయస్సే తన రాజకీయ లక్ష్యమని అన్నారు. వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే పేదలు, మహిళలు, యువతకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని పేర్కొన్నారు. తనను ఆదరించి, ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. అంతకు ముందు నాయకులు మాట్లాడుతూ.. సింగపురం దయాకర్ ను గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మంచివాడు మనవాడు అందర్నీ కలుపుకొని వెళ్లే వ్యక్తి, అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వంతోనే సాధ్యం కనుక, రేపు జరిగే మున్సిపల్ పోలింగ్ లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సింగపురం దయాకర్ 'చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 1వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 13 వార్డులో భారీ ర్యాలీతో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం









▪ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో ముందుకు సాగిన కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం
▪ 'బ్యాటరీ టార్చి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి: ఓటర్లకు విజ్ఞప్తి చేసిన రడపాక ఆరోగ్యం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
స్టేషన్ఘన్పూర్ 13వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి రడపాక ఆరోగ్యం భారీ ర్యాలీతో పాటు ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు వీధులన్నీ ప్రచార నినాదాలతో మార్మోగాయి. ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను గమనించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా నిలుస్తానని, రేపు జరిగే మున్సిపల్ పోలింగ్ లో 'బ్యాటరీ టార్చి" గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా రడపాక ఆరోగ్యం 13వ వార్డు ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే పారదర్శక పాలనతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. గెలుపు అవసరాన్ని ప్రజలకు వివరించగా, స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ ప్రచారం వార్డులో విశేష ఉత్సాహాన్ని నింపింది. ఈ ప్రచార కార్యక్రమంలో మాతంగి కుమార్ సింగపురం రవి రాజారపు రవీందర్ జీడీ ప్రసాద్ ప్రతిష్ శేషి కుమార్ రంజిత్ నవీన్ రంజిత్ చింటూ రాజ్ ప్రశాంత్ కుమార్ రాజేందర్, వార్డు ప్రజలు, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటనపై స్పందించిన ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**
రేగొండ మండలం పొనగండ్ల గ్రామంలో 8 ఏళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచార ఘటనపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తీవ్రంగా స్పందించారు. ఈ ఘటన అత్యంత దారుణమని పేర్కొన్న ఎంపీ, చిన్నారిపై అమానుష ఘటనకు పాల్పడిన శ్రీకాంత్, గణేష్‌లకు చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసు అధికారులను కోరారు. కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. బాధిత చిన్నారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పాలని ఎంపీ డా. కడియం కావ్య గారు స్పష్టం చేశారు.

# డార్మెంట్ జనధన్ ఖాతాలు, పెండింగ్ బీమా క్లెయిమ్‌లపై పార్లమెంట్ లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**

ప్రధాన మంత్రి జనధన్ యోజన (పీఎం జెడివై) కింద ప్రారంభించిన ఖాతాల్లో పెద్ద సంఖ్యలో నిష్క్రియ (డార్మెంట్) ఖాతాలు కొనసాగుతుండటంపై, అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బీ వై), ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) కింద క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండటంపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై లోక్‌సభలో ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు. ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం తదితర జిల్లాల పరిధిలో జనధన్ ఖాతాలు 2023 మార్చిలో 10.80 లక్షల నుంచి 2025 మార్చికి 12.50 లక్షలకు పెరిగాయి. అయితే వీటిలో గణనీయమైన సంఖ్య ఇంకా వినియోగంలోకి రాకపోవడం గమనార్హం. 2026 జనవరి 21 నాటికి వరంగల్ జిల్లాలోనే సుమారు 2.99 లక్షల జనధన్ ఖాతాలు డార్మెంట్‌గా ఉన్నట్లు కేంద్రం అంగీకరించింది. వీటిలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద 1.46 లక్షల ఖాతాలు ఉండగా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తదితర బ్యాంకులు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే బ్యాంకుల వారీగా డార్మెంట్ ఖాతాల వివరాలు కేంద్ర స్థాయిలో నిర్వహించడం లేదని ప్రభుత్వం చెప్పడంతో, పథకాల వాస్తవ ప్రయోజనం ప్రజలకు అందుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఇదే సమయంలో పి ఎం ఎస్ బి వై బీమా పథకాల కింద క్లెయిమ్‌లు ఉన్నప్పటికీ, వాటి పరిష్కారంలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. 2026 జనవరి 14 నాటికి పి ఎం ఎస్ బి వై కింద 35 క్లెయిమ్‌లు, పి ఎం ఎస్ బి వై కింద 74 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గ్రామీణ, అర్ధనగర ప్రాంతాల ప్రజలు ఖాతాల యాక్టివేషన్, కేవైసీ (కేవైసీ) నవీకరణ, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్, బీమా అవగాహన, క్లెయిమ్ పరిష్కారంలో ఇంకా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని డా. కావ్య పేర్కొన్నారు. గత ఏడాది జూలై నుంచి అక్టోబర్ వరకు నిర్వహించిన గ్రామ పంచాయతీ సాచురేషన్ క్యాంపెయిన్‌లో నియోజకవర్గ పరిధిలో 1,054 శిబిరాలు నిర్వహించిన విషయాన్ని ఎంపీ స్వాగతించినప్పటికీ, ఇవి సరిపోవని, నిరంతర చర్యలు అవసరమని స్పష్టం చేశారు. డార్మెంట్ ఖాతాలు, పెండింగ్ క్లెయిమ్‌ల సమస్యలు కొనసాగితే ఆర్థిక సమావేశం లక్ష్యం నెరవేరదని పేర్కొన్న డా. కావ్య గారు, బలమైన పర్యవేక్షణ వ్యవస్థ, ఇంటింటా సేవలు, ఆర్బీఐ ఒంబుడ్స్‌మన్ ద్వారా వేగవంతమైన ఫిర్యాదు పరిష్కారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులెవ్వరూ ప్రయోజనాలకు దూరం కాకుండా తాను నిరంతరం పోరాడుతానని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు.

# మహిళా డీఎస్పీ కల్పనా వర్మ సస్పెండ్



**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 9**

ఆర్థిక అవకతవకలు, అధికార దుర్వినియోగం, పోలీసు శాఖకు సంబంధించిన రహస్య సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. చతిస్గడ్ ఆర్థిక అవకతవకలు,అధికార దుర్వినియోగం,పోలీసు శాఖకు సంబంధించిన రహస్య సమాచారాన్ని లీక్ చేసిన ఆరోపణలపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దంతెవాడ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న డీఎస్పీ కల్పనా వర్మను తక్షణమే సస్పెండ్ చేస్తూ హోం శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.రాయ్‌పూర్‌కు చెందిన వ్యాపారవేత్త దీపక్ టాండన్‌తో డీఎస్పీ కల్పనా వర్మకు ఉన్న వివాదంపై ప్రభుత్వం అదనపు ఎస్పీ స్థాయి అధికారితో ప్రాథమిక విచారణ జరిపించింది.ఈ విచారణలో భాగంగా అధికారులు సుమారు 1,475 పేజీల సుదీర్ఘ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.తన హోదాను అడ్డుపెట్టుకుని అక్రమంగా ఆర్థిక ప్రయోజనాలు పొందడం. పోలీసు శాఖకు సంబంధించిన అత్యంత సున్నితమైన,రహస్య సమాచారాన్ని వాట్సాప్ చాట్స్ ద్వారా సదరు వ్యాపారవేత్తకు చేరవేయడం.అక్రమ పద్ధతుల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కూడపెట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ సివిల్ సర్వీసెస్ నియమావళి,1965ను ఉల్లంఘించడం.వ్యాపారవేత్త దీపక్ టాండన్ చేసిన ఆరోపణలు ఈ కేసులో అత్యంత కీలకంగా మారాయి. కల్పనా వర్మ తనను 'ప్రేమ వల' లో దించి 2021 నుంచి సుమారు రూ.2.5 కోట్లు వసూలు చేసినట్లు ఆయన గత డిసెంబర్ (2025) నెలలో ఫిర్యాదు చేశారు.ఇందులో రూ. 2 కోట్ల నగదుతో పాటు,ఒక లగ్జరీ కారు, రూ.12 లక్షల విలువైన డైమండ్ రింగ్,రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.తన సోదరుడి పేరుతో హోటల్ ప్రారంభించేందుకు కూడా పెద్ద మొత్తంలో డబ్బు తీసుకున్నారని ఆయన ఆరోపించారు.విచారణ సమయంలో కల్పనా వర్మ ఇచ్చిన స్టేట్‌మెంట్లలో పరస్పర విరుద్ధమైన అంశాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆమె ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సరైన ఆధారాలు, చూపకపోవడం,వాట్సాప్ చాట్‌లలో కీలక సమాచారం బయటపడటంతో ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. ప్రస్తుతం సస్పెన్షన్ కాలంలో కల్పనా వర్మ ప్రధాన కార్యాలయం నవ రాయ్‌పూర్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉంటుంది. నిబంధనల ప్రకారం ఆమెకు జీవన భృతి అందుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ ఘటన పోలీసుల వర్గాల్లో పెద్ద దుమారాన్నే రేపుతోంది.

# మీరు వేసే ఓటు అభివృద్ధికి సోపానం







- రాజయ్య 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఎం చేశాడు
- అధికారంలో ఉన్నప్పుడే ఎం చేయలేదు ఇప్పుడు ఎలా చేస్తాడు
- ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం కావాలి
- 11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**

స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు అలోచించి ఓటు వేయాలని, మీరు వేసే ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ శివునిపల్లి పరిధిలోని 2,3,4,5, చాగల్ పరిధిలోని 6,7,8,9 వార్డులలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పాలకరిస్తూ, స్థానిక సమస్యలను తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గమే నా కుటుంబం అని నాకున్న ఏకైక లక్ష్యం, నా ఆలోచన అంతా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మాత్రమే అని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తోనే 30ఏళ్లుగా రాజకీయాలలో ఉంటున్నానని తెలిపారు. మీ మద్దతుతోనే కడియం శ్రీహరి అనే వ్యక్తి నీతి నిజాయితీకి మారుపేరుగా ఉండగలుగుతున్నని అన్నారు. 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఏనాడూ అవినీతి అక్రమాలకు పాల్పడలేదని మీరు ఇచ్చిన అవకాశాన్ని ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ఉపయోగిస్తూ నిజాయితీగా పని చేస్తున్నాని వెల్లడించారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలలో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని గత 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న రాజయ్య ఒరగబెట్టింది ఏమి లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని మరిచి చిల్లరపనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గ పరువు తీసి చెడ్డ పేరు మాత్రం తెచ్చాడని ఆరోపించారు. పనులు అమ్ముకున్నాడు, పదవులు అమ్ముకున్నాడు, పథకాలు అమ్ముకున్నాడని అలాంటి వ్యక్తిని నమ్మి ఓటు వేస్తే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని సూచించారు. బిఆర్ఎస్, బీజేపీ వాళ్ళు ఓట్ల కోసం వస్తున్నారని వాళ్లకు ఓటు వేస్తే మురుకి కాలువలో వేసినట్లే నని తెలిపారు. బీజెపికి తెలంగాణపై ప్రేమ లేదని తెలంగాణ ఏర్పడి 12ఏళ్ళు అవుతున్నా ఇప్పటివరకు ఒక్క జాతీయ ప్రాజెక్టు ఇచ్చింది లేదు, నిధులు మంజూరు చేసింది లేదని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పై సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని ఆక్షేపించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి 1400కోట్ల నిధులు తీసుకువచ్చానని తెలిపారు. నేడు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఘనపూర్, శివునిపల్లి, చాగల్ గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీ చేసానని ఇప్పుడు ఘనపూర్ మున్సిపాలిటీని మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసుకోవాల్సి ఉందని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన ఘనపూర్ మున్సిపాలిటీలోని సమస్యలను ముఖ్యమంత్రికి వివరించాగానే తక్షణమే 50కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటికే 25కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. మరిన్ని అభివృద్ధి పనులు జరగలాన్నా, మీ వార్డులలో సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. కావున ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు అలోచించి ఓటు వేయాలని మీరు వేసే ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలని కోరారు. 11వ తేదీన జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, పరిశీలకులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ఘనంగా 'బైక్" ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ-గట్టయ్య

- బైక్ ర్యాలీతో.. పార్టీ శ్రేణుల్లో జోష్ నింపిన కాంగ్రెస్ నాయకులు నీల గట్టయ్య
- 'చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి







**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 9**

స్టేషన్ఘన్పూర్ లోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ-గట్టయ్య ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఘనంగా 'బైకు" ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువకులు, అభిమానులు హాజరై తమ ఉత్సాహాన్ని చాటారు. పార్టీ జెండాలతో అలంకరించిన బైకులతో సాగిన ర్యాలీ వార్డు ప్రధాన వీధుల్లో సందడి చేసింది. ఈ సందర్భంగా 11వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నీల రాజమ్మ గట్టయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ప్రజాసేవ చేయడమే మా జీవిత లక్ష్యం అని, రాజకీయాలు పదవుల కోసం కాదు... ప్రజల కోసం అని, గెలిచిన వెంటనే 11వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. నా వార్డు ఓటర్లకు చేదోడు వాదోడుగా నిలుస్తూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని అని స్పష్టం చేశారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. 11వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజల ఆశీర్వాదం అవసరమని, రేపు జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'చేతి" గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసిందిగా 11 వ వార్డు ఓటర్లకు నీల రాజమ్మ గట్టయ్య విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు రోజురోజుకీ పెరుగుతోందని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. బైకు ర్యాలీతో వార్డు మొత్తం కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషన్ రాజ్, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ టీడీఆర్ పాలసీ దుర్మార్గం!

- గృహ కొనుగోలుదారులపై మోయలేని భారం
- పారదర్శకమైన టీడీఆర్ పాలసీను అమలు చేయాలి
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 9**

తమ రాజకీయ లబ్ది కోసం తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వ బదిలీ చేయగల అభివృద్ధి హక్కుల (టీడీఆర్) పాలసీ దుర్మార్గం అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం హైదరాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో బిల్డర్లు, డెవలపర్లు, సామాన్య గృహ కొనుగోలుదారులకు అనవసరమైన ఇబ్బందులను సృష్టించిన టీడీఆర్ పాలసీ మొత్తం మానిప్యులేషన్‌తో కూడుకున్నదని దీనిని తీవ్రంగా వ్యతరేకిస్తున్నా మని ఎం. జావేద్ లతీఫ్ తెలిపారు. ఈ విధానం ప్రజా సంక్షేమం కంటే స్వార్థ ప్రయోజనాల కు ప్రాధాన్యత ఇస్తుందని, దీనిని వెంటనే సవరించాలని కోరారు. ఈ విధానం ప్రకారం 10 అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న నివాస భవనాల బిల్డర్లు 10వ అంతస్తు పైన ఉన్న బిల్ట్-అప్ ఏరియాలో 10%కి సమానమైన టిడిఆర్ ను కొనుగోలు చేయాలన్న నిబంధన, బిల్డర్ల, డెవలపర్ల భారాన్ని పెంచుతుందని, మరియు మధ్యతరగతి గృహ కొనుగోలుదారులపై ధరల పెరుగుదల మోయలేని భారంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం భూమిని అప్పగించే భూ యజమానులకు కొత్త టిడిఆర్ సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వల్ల, టిడిఆర్ ట్రేడింగ్ ధరలు ముఖ విలువలో 22--25% నుండి 55--60% వరకు పెరిగాయని, ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని కుంగదీసిందని చెప్పారు. రోడ్లు మరియు నీటి వనరుల వంటి మౌలిక సదుపాయాల కోసం అప్పగించిన భూమికి న్యాయమైన పరిహారంగా ఉద్దేశించిన టిడిఆర్ సర్టిఫికెట్లు సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఆయుధంగా మారుతున్నాయని, సరస్సులు మరియు నాలాల సమీపంలోని ప్రాంతాలకు పరిహారాన్ని 200--400%కి పెంచడం సానుకూలమన్నారు. ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉండే విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం విడి, బిల్డర్ల ఖర్చు పెరుగుదల నుండి గృహ కొనుగోలుదారులను రక్షించడానికి తప్పనిసరిగా పారదర్శక విధానాన్ని అమలు చేయాలనీ, హోర్డింగ్ మరియు కార్టెల్ కార్యకలాపాలపై పారదర్శక దర్యాప్తు చేయాలనీ, టిడిఆర్ జారీలను వెంటనే పునఃప్రారంభించాలని ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్ చేసారు.

# ఐటి కంపెనీల్లో ఎఐ నిపుణుల నియామకాలు వీసా ఖర్చులకు వెనకాడని ప్రముఖ సంస్థలు

భవిష్యత్తు ఏఐదే అని అమెరికా టెక్ కంపెనీలు బలంగా నమ్ముతున్నాయి. భారీగా పెట్టుబడులు కుమ్మరిస్తున్నాయి. అంతేకాకుండా, ఈ రంగానికి చెందిన విదేశీ నిపుణులను హెచ్-1బీ వీసాల ద్వారా పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి. వీసా ఫీజులు పెరిగినప్పటికీ అమెరికా టెక్ సంస్థలు అక్కడి కార్మిక శాఖకు వీసా పిటిషన్లు దరఖాస్తు చేసుకుంటున్నాయి. నేషనల్ ఫౌండేషన్ ఫర్ అమెరికన్ పాలసీ (ఎన్ఎఫ్ఏపీ) సంస్థ జరిపిన అధ్యయనంలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. అమెజాన్, మెటా, గూగుల్, మైక్రోసాఫ్ట్ యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో విదేశీయుల నియామకాల కోసం సమర్పించిన లేబర్ కండీషన్ అప్లికేషన్లలో(ఎల్‌సీఏ) మెజారిటీ ఏఐ సంబంధిత ఉద్యోగాలవే. ఫారినర్ల తరఫున హెచ్-1బీ పిటిషన్‌ల దాఖలకు మునుపు కంపెనీలు ఎల్‌సీఏను దాఖలు చేస్తాయన్న విషయం తెలిసిందే. అమెజాన్ సమర్పించిన 60 శాతం ఎల్‌సీఏ దరఖాస్తులు ఏఐ సంబంధిత ఉద్యోగాల కోసమేనని ఎన్ఎఫ్ఏపీ అధ్యయనంలో తేలింది. మెటా ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 58 శాతం, గూగుల్ ఎల్‌సీఏ దరఖాస్తుల్లో 71 శాతం ఏఐ సంబంధిత ఉద్యోగాలవేనని తెలిసింది. ఏఐ రంగంలో నిలదొక్కుకునేందుకూ అమెరికా సంస్థలు విదేశీ నిపుణులపై ఆధారపడుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఫోర్బ్స్ కథనం ప్రకారం, అమెరికన్ టెక్ కంపెనీలు ఇప్పటికే ఏఐపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రతిభావంతులైన విదేశీ ఉద్యోగుల వీసా ఖర్చుల విషయంలో కూడా వెనకాడట్లేదు. ఖర్చులు తగ్గించుకునేందుకే కంపెనీలు హెచ్-1బీ వీసాదారులకు ఉద్యోగాలు ఇస్తాయన్న విమర్శ ఇకపై చెల్లుబాటు కాదని కూడా విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. 1990-2010 మధ్య కాలంలో అమెరికా ఉత్పాదకతలో 30 శాతం -50 శాతం స్టెమ్ రంగాలకు చెందిన విదేశీ నిపుణులు కారణమని కొందరు ఆర్థికవేత్తలు అంచనావేశారు. ఏఐ రంగంలో అమెరికా అగ్రగామిగా ఉండాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు చెప్పారు. అయితే, వలసలపై ఆయన అమలు చేస్తున్న కఠిన ఆంక్షల కారణంగా అమెరికా వెనకబడే అవకాశం ఉందన్న కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి.

# ముగిసిన జిహెచ్ఎంసి పదవీకాలం మేయర్ విజయలక్ష్మికి సన్మానం

**భారతీయ వెలుగు హైదరాబాద్,ఫిబ్రవరి9**

నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131